/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి | సోమవారం • 13-2-2023 • సంపుటి:7 • సంచిక:39 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

మాఘమాసం, సోమవారం, తిథి: అష్టమి, ఉ.9.46 నుంచి రేపు ఉ.9.04 వరకు, నక్షత్రం: విశాఖ, ఉ.2.27 నుంచి రేపు ఉ.2.35 వరకు, వర్జ్యం: ఉ.6.30-8.03 వరకు, దుర్ముహూర్తం: మ.12.07-12.53 వరకు, రాహుకాలం: ఉ.8.13-9.39 వరకు



## కష్టాల్లో ఉంటే.. దోచుకుంటున్నారు!

2

## ప్రభుత్వరంగ బ్యాంకుల లాభాల్లో 65% వృద్ధి

లాభాల్లో వృద్ధిపరంగా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మంచి పనితీరు కనబర్చింది

2





# ఏపీ కొత్త గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిగా పనిచేసిన అనుభవం

అయోధ్య తీర్పు ఇచ్చిన జడ్జీల్లో ఒకరు

పలు రాష్ట్రాలకు గవర్నర్లను నియమించిన కేంద్రం



సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నజీర్ పలు కీలక తీర్పులను వెల్లడించారు. ట్రిపుల్ తలాక్, అయోధ్య-బాబ్రీ మసీదు వివాదం, నోట్ల రద్దు, గోప్యత హక్కు వంటి కేసుల్లో తీర్పు వెలువరించిన ధర్మాసనంలో ఆయన ఒకరు..

అమరావతి, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): పలు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించిన కేంద్రం.. ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ని నియమించింది. గతంలో ఆయన సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పని చేశారు. గతంలో అయోధ్య కేసులో తీర్పు ఇచ్చిన ఐదుగురు జడ్జిల బెంచ్‌లో అబ్దుల్ ఒకరు. ట్రిపుల్ తలాఖ్ కేసును విచారించిన ధర్మాసనంలోనూ ఆయన సభ్యునిగా ఉన్నారు. ఈనెల 24వ తేదీన పదవీ విరమణ చేసిన ఆయన్ను బిశ్వభూషణ్ హరిచందన్ స్థానంలో ఏపీ గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు. అటు బిశ్వభూషణ్‌ను ఛత్తీస్గఢ్ గవర్నర్‌గా కేంద్రం పంపింది.

మరోవైపు.. మహారాష్ట్ర గవర్నర్ భగత్సింగ్ కోష్యారీ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. ఆయన స్థానంలో జార్ఖండ్ గవర్నర్ రమేశ్ బాయిస్‌ను మహారష్ట్ర గవర్నర్గా నియమితులయ్యారు. గవర్నర్‌గా ఉన్న సమయంలో కోష్యారీపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వచ్చాయి. బీజేపీకి వంత పాడుతున్నారని కాంగ్రెస్, ఉద్ధవ్ ఠాక్రే, శివసేన, ఎన్సీపీలు ఆరోపించాయి. ఇక ..మిగతా 2లో



## రాష్ట్రం మరింత పురోగమిస్తుంది

అబ్దుల్ నజీర్‌కు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు

2



## విజయవంతం కావాలి

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు



## దేశంలోనే అతిపెద్ద ఎక్స్‌ప్రెస్ వే

'ఢిల్లీ-ముంబై' తొలి దశను ప్రారంభించిన ప్రధాని మోదీ

అమెరికా స్థాయిలో రోడ్డు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

జైపూర్, ఫిబ్రవరి 12: రాజస్థాన్‌లోని దౌసాలో దాదాపు 1,400 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వే మొదటి దశను ప్రధాని మోదీ ప్రారంభించారు. 246 కిలోమీటర్ల ఢిల్లీ- దౌసా-లాల్‌సోట్ ఎక్స్‌ప్రెస్‌వే మార్గంలో ఢిల్లీ నుంచి జైపూర్‌కు ప్రయాణ సమయం ఐదు గంటల నుంచి మూడున్నర గంటల వరకు తగ్గుతుంది. ఇది మొత్తం ప్రాంతంలో ఆర్థిక అవకాశాలను పెంచుతుందని కూడా భావిస్తున్నారు. తూర్పు రాజస్థాన్‌లోని దౌసాలోని ధనవర్ గ్రామంలో జరిగిన ఒక బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తూ.. మౌలిక సదుపాయాలపై పెట్టుబడి మరిన్ని పెట్టుబడులను తెస్తుందని అధ్యయనాలు చూపిస్తున్నాయని ..మిగతా 2లో



## మత్తు వలలో పాఠశాల విద్యార్థినులు..

కేరళ పోలీసుల విచారణలో విస్తుబోయే అంశాలు

తిరువనంతపురం, ఫిబ్రవరి 12: కొద్ది రోజుల క్రితం కేరళ పోలీసుల ఎదుట గంజాయి మత్తులో ఓ యువతి హల్‌చల్ చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. విచారణ చేస్తే తేలిన విషయం ఏంటంటే.. ఆ యువతి చదువులో ఒకప్పుడు టాపర్ అని. గంజాయి మాఫియా ఆమెను ఒక క్యారియర్‌గా మార్చి.. చివరకు మత్తుకు బానిసను చేసిందని పోలీసుల విచారణలో తేలింది. ప్రస్తుతం కేరళలో ఇలా మత్తు ..మిగతా 2లో



## జొమాటో సంచలన నిర్ణయం..

225 నగరాల్లో సేవలు నిలిపివేత!

ముంబయి, ఫిబ్రవరి 12: ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 225 చిన్న నగరాల్లో తమ సంస్థ సేవలు నిలిపివేసినట్లు ప్రకటించింది. కంపెనీ మూడో త్రైమాసిక ఫలితాల విడుదల సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడించింది. గ్రాస్ ఆర్డర్ విలువ 0.3 శాతం ఉన్న కారణంగా ఆయా నగరాల్లో సేవలు నిలిపివేస్తున్నట్లు నివేదికలో పేర్కొంది. 'గత కొన్ని త్రైమాసికాలుగా 225 నగరాల్లో వ్యాపారం ప్రోత్సాహకరంగా లేదు. ప్రస్తుతం ఫుడ్ డెలివరీ మార్కెట్‌లో నెలకొన్న ..మిగతా 2లో

## ఢిల్లీ వేదికగా మరోసారి రైతు పోరాటం



కిసాన్ సంయుక్త జాతీయ నేత రాకేశ్ టికాయత్

విజయవాడ, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): రైతు సమస్యలపై మార్చి 20న ఢిల్లీ వేదికగా రైతు పోరాటం నిర్వహించనున్నట్టు కిసాన్ సంయుక్త జాతీయ నేత రాకేశ్ టికాయత్ ..మిగతా 2లో

## చేసిన దానికి అనుభవించక తప్పదు

జస్టిస్ గోపాలగౌడ వ్యాఖ్యలను అధికారులు సీరియస్‌గా తీసుకోవాలి: జనసేన అధినేత పవన్ కల్యాణ్

అమరావతి, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోపాలగౌడ ఇటీవల విజయవాడలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఏపీ ప్రభుత్వ పాలనపై నిశిత విమర్శలు చేశారు. అంతేకాదు అధికారులకు కూడా ఆయన హితవు పలికారు. పోలీసు డిపార్ట్‌మెంటులో కొందరు ప్రైవేటు సైన్యంలా మారిపోయారని విమర్శించారు. ప్రతిపక్ష నేతలను కారులోనే ఉండాలని, కారులోంచి కదలొద్దని ఆదేశిస్తున్నారని విశాఖలో జనసేనాని పవన్ కల్యాణ్‌కు ఎదురైన పరిస్థితిని ప్రస్తావించారు. దీనిపై పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో స్పందించారు. జస్టిస్ గోపాలగౌడ ..మిగతా 2లో





## ఆల్‌టైం రికార్డు సృష్టించిన చికెన్ ధర..

పాక్‌లో కేజీ రూ.720..!

ఇస్లామాబాద్, ఫిబ్రవరి 12: పొరుగుదేశం పాకిస్తాన్‌లో చికెన్ ధర ఆకాశన్నంటింది. కరాచీ సహా ఇతర నగరాల్లో కేజీ చికెన్ ధర ఏకంగా రూ.720కి చేరింది. పాకిస్తాన్ చరిత్రలోనే ధర ఇంతలా పెరగడం ఇదే తొలిసారి అని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే చికెన్ రేటు రికార్డు స్థాయిలో పెరగడానికి పౌల్ట్రీ వ్యాపారాలు మూతపడటమే ప్రాధన కారణమని పాకిస్తాన్ మీడియా ..మిగతా 2లో

## ఏయూలో గంజాయి కలకలం..

గంజాయి, మత్తుపదార్థాలు యథేచ్ఛగా రవాణా

నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

7



## వైసీపీ సర్కార్ దివాలా తీసింది



మద్యం, ఖనిజ సంపదతో నడుస్తోంది

ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్నారు

కేంద్రమంత్రి దేవ్‌సింహ్ చౌహాన్

7

## రెండు పార్టీలు ప్రజల్లోకి వెళ్ళే పరిస్థితి లేదు

అధికార వైసీపీ, విపక్ష టీడీపీపై విరుచుకుపడ్డ బీజేపీ నేత, జాతీయ కార్యదర్శి

7



రెండు రోజుల కిందట జగనాసుర రక్తచరిత్ర అని టీడీపీ పుస్తకం విడుదల చేసింది

లిక్కర్ స్కాంలో ఎవరు ఉన్నా చట్టం ప్రకారం శిక్ష తప్పడం లేదు

బీజేపీ నేత సత్యకుమార్

## మంచిమాట

ఒక లక్ష్యంతో కృషి చేస్తే
ప్రతి వ్యక్తికీ నేడు
కాకపోయినా రేపైనా
బాగుపడే అవాకశం
వచ్చి తీరుతుంది.

శుభోదయం

## క్షుద్ర శక్తుల కోసం హత్య

మంత్రగాడిని బలిచ్చి రక్తం తాగిన శిష్యుడు

రాయ్‌పూర్, ఫిబ్రవరి 12: సమాజం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నా.. ఆధునిక పరిజ్ఞానంతో ఎన్ని ఆవిష్కరణలు చేసినా.. కొన్ని ప్రాంతాలు మాత్రం ఇంకా మూఢనమ్మకాలనే నమ్ముతూ అంధకారంలోనే మగ్గిపోతున్నాయి. ముఖ్యంగా క్షుద్రశక్తుల కోసం చంపడమో.. చావడమో.. లాంటి పనులు చేస్తూనే ఉన్నారు. చత్తీస్‌గఢ్‌లోని ధామ్తరీ జిల్లాలో ఒళ్లు గగుర్పొడిచే ఘటన చోటుచేసుకుంది. క్షుద్రపూజలు చేసే వ్యక్తిని అతడి శిష్యుడే దారుణంగా చంపేశాడు. అనంతరం ఆ మంత్రగాడి రక్తం తాగాడు. పోలీసులు నిందితుడిని అరెస్టు చేయడంతో ఈ సంచలన ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. బసంత్ సాహు అనే వ్యక్తి దగ్గర రౌనక్ సింగ్ ఛబ్రా అలియాస్ మన్య అనే వ్యక్తి తంత్ర విద్య నేర్చుకుంటున్నాడు. ఈ క్రమంలో గురుశిష్యులు ఇద్దరూ ..మిగతా 2లో



## తెగని నెల్లూరు పంచాయితీ

మరో నేతపై వేటు

ఆనం, కోటం.. ఇప్పుడు కేతం



అమరావతి, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): నెల్లూరు రాజకీయాలు వేడెక్కుతున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లో నెల్లూరు పంచాయితీ కొనసాగుతూనే వస్తోంది. అందరి దృష్టి ఉమ్మడి నెల్లూరు జిల్లా మీదే నిలిచింది. అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న జిల్లానే అయినప్పటికీ- ఒకరి తరువాత ఒకరుగా- ఆ పార్టీకి చెందిన ఇద్దరు సీనియర్ నాయకులు తిరుగుబాటు ..మిగతా 2లో



7

## కేంద్రం తక్షణం బీసీల జన గణన జరపాలి

కాంగ్రెస్ నేత రఘువీరారెడ్డి

## నన్ను పెళ్లి చేసుకుంటే బతికిస్తా..

2

నెల్లూరులో పెళ్లిళ్ల బాబా మాయలు

## ప్రభుత్వరంగ బ్యాంకుల లాభాల్లో 65% వృద్ధి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: ప్రభుత్వ రంగ బ్యాంకుల లాభాలు డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 65 శాతం పెరిగి రూ.29,175 కోట్లకు చేరాయి. లాభాల్లో వృద్ధిపరంగా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మంచి పనితీరు కనబర్చింది. ఈ బ్యాంకు లాభం 139 శాతం పెరిగి రూ.775 కోట్లకు చేరింది. బీఓఎం తర్వాత యూకో బ్యాంక్ లాభం 110 శాతం వృద్ధితో రూ.653 కోట్లకు చేరింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్ లాభాల్లో సైతం 100 శాతానికి పైగా వృద్ధి నమోదుకావడం విశేషం. ముంబయి కేంద్రంగా పనిచేస్తున్న యూనియన్ బ్యాంక్ లాభం 107 శాతం పెరిగి రూ.2,245 కోట్లకు చేరింది. ఇండియన్ బ్యాంక్ లాభం 102 శాతం వృద్ధితో రూ.1,936 కోట్లకు పెరిగింది. మొత్తం 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు కలిపి రూ.29,175 కోట్ల లాభాన్ని నమోదు చేశాయి. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఈ లాభం రూ.17,729 కోట్లుగా ఉంది. 65 శాతం వృద్ధి నమోదైంది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల వ్యవధిలో పీఎస్‌బీల లాభాలు రూ.48,893 కోట్ల నుంచి 43 శాతం పెరిగి రూ.70,166 కోట్లకు చేరాయి. తొలి త్రైమాసికంలో రూ.15,306 కోట్లు, రెండో త్రైమాసికంలో రూ.25,685 కోట్లు, మూడో దాంట్లో రూ.29,175 కోట్ల లాభాల్ని గడించడం విశేషం. వరుసగా 9 శాతం, 50 శాతం, 65 శాతం వృద్ధిని నమోదు చేశాయి. స్థూల, నికర నిరర్థక ఆస్తుల పరంగా చూస్తే బీఓఎం, ఎస్‌బీఐ అతితక్కువ ఎన్పీఏలను కలిగి ఉన్నాయి. ఈ రెండు బ్యాంకుల స్థూల ఎన్పీఏలు వరుసగా 2.94 శాతం, 3.14 శాతంగా ఉన్నాయి. నికర ఎన్పీఏలు 0.47 శాతం, 0.77 శాతంగా నమోదయ్యాయి.

## కష్టాల్లో ఉంటే.. దోచుకుంటున్నారు!

ఇస్తాంబుల్: భూకంపం ధాటికి తుర్కియే అల్లాడిపోతోంది. కుప్పకూలిన భవనాల కింద వేలాది మృతదేహాలు బయటపడుతున్నాయి. లక్షలాది మంది గాయపడ్డారు. ఎంతో మంది నిరాశ్రయులయ్యారు. ఇంతటి విషాదకర పరిస్థితుల్లో మానవత్వం చాటాల్సిందిపోయి.. కొందరు చేతివాటం చూపుతున్నారు. అలాంటి వారిని పట్టుకునేందుకు ఆ దేశ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. గతవారం తుర్కియేలో భారీ భూకంపాలు సంభవించిన విషయం తెలిసిందే. రిక్టర్ స్కేలుపై తీవ్రత 7.8గా నమోదైంది. భూప్రకంపనలకు భవనాలు కుప్పకూలాయి. ఇప్పటి వరకు 28వేలకు పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు ఆ శిథిలాల కింద చిక్కుకుపోయారు. వారిని రక్షించేందుకు ఓ వైపు సహాయక చర్యలు జరుగుతుండగా మరోవైపు దొంగలు మృతదేహాల వద్ద ఆభరణాలు, నగదు దోచుకుంటున్నారు. దుకాణాల్లో చొరబడి దొరికింది దొరికినట్లు ఎత్తుకెళ్తున్నారు. మరికొందరు భూకంపం బాధితుల్ని ఆదుకుంటామని చెబుతూ మోసం చేస్తున్నారు. ఈ విషయంపై దృష్టి సారించిన తుర్కియే పోలీసులు 48 మందిని అరెస్టు చేశారు. హటే ప్రావిన్స్‌లో దోపిడీలకు పాల్పడిన 42 మందిని, గజియాటెంప్‌లో ఆరుగురు మోసగాళ్లను అదుపులోకి తీసుకున్నారు. దోపిడీలకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఆ దేశాధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ స్పష్టం చేశారు. భూకంపం సంభవించిన నేపథ్యంలో తుర్కియేలోని 10 ప్రావిన్సుల్లో మూడు నెలల పాటు అత్యవసర పరిస్థితిని విధిస్తున్నట్లు ఎర్డోగాన్ గతవారమే ప్రకటించారు. సాధారణంగా అత్యవసర పరిస్థితుల్లో దోపిడీలకు పాల్పడే వారిని 4 రోజుల పాటు నిర్బంధించేవారు. కానీ, ఈ సారి అదనంగా మరో మూడు రోజులు అంటే వారం పాటు కస్టడీ అధికారం అధికారులకు ఇస్తున్నట్లు తెలిపారు.

## మత్తు వలలో పాఠశాల విద్యార్థినులు..

(మొదటిపేజీ తరువాయి)

వలలో చిక్కుకున్న యువతులు అనేక మంది ఉన్నారని పోలీసుల విచారణలో స్పష్టమైంది. దీంతో డ్రగ్స్ నుంచి వారిని విముక్తులను చేసే దిశగా అక్కడి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తాజాగా కేరళ పోలీసులు చేపట్టిన సర్వేలో 21 ఏళ్లలోపు ఉన్న యువత డ్రగ్స్‌కు బానిసలైనట్లు వెల్లడైంది. అందులోనూ 40 శాతం మంది వయసు 18 ఏళ్లలోపే ఉండటం విస్తుగొలుపుతోంది. ఇంకా దారుణమైన విషయం ఏమిటంటే బాలికలు ఎక్కువగా డ్రగ్స్ వాడటం. మత్తుకు బానిసలైన పలువురు విద్యార్థినులు క్యారియర్లుగా పని చేయడం. గతంలో కళాశాలలో ఎక్కువగా డ్రగ్స్ కేసులు బయటపడ్డాయని, ఇప్పుడు పాఠశాలల్లో డ్రగ్స్ ఎక్కువగా దొరుకుతున్నాయని కేరళ అదనపు డీజీపీ (లా అండ్ ఆర్డర్) ఎంఆర్ రంజిత్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'గంజాయి రవాణాకు పాల్పడే కొందరు మహిళలు బాలికలను ఈ రొంపిలోకి దించుతున్నారు. బాలికలతో సన్నిహితంగా మెలుగుతూ వారితో మాటలు కలిపి డ్రగ్స్ బానిసలుగా మారుస్తున్నారు. పాఠశాలల చుట్టూ ఉన్న 18301 చిన్న చిన్న దుకాణాల్లో దాడులు చేయగా డ్రగ్స్ అక్కడి నుంచే సరఫరా అవుతున్నట్లు తేలింది. దాంతో 401 కేసులు నమోదు చేశాం. 462 మందిని అరెస్టు చేసి.. 20.97 కిలోల గంజాయి, 186.38 గ్రాముల ఎండీఎంఏ పదార్థం, 1122.1 గ్రాముల హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నాం. పాఠశాలలపై నిఘా పెంచడంతో కొన్ని ముఠాలు ట్యూషన్ సెంటర్లను లక్ష్యంగా చేసుకున్నాయని' సంచలన విషయాలను వెల్లడించారు. రాష్ట్రంలోని 472 పోలీస్‌స్టేషన్ల పరిధిలో 1337 డ్రగ్స్ బ్లాక్‌స్పాట్లను గుర్తించారు.

ఇక విద్యార్థులను డ్రగ్స్ నుంచి విముక్తులను చేసేందుకు చైల్ ప్రొటెక్షన్ యూనిట్ సభ్యులు అనేక పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులు కూర్చునే బెంచీలు, డెస్కులు, పుస్తకాల సంచుల్లో డ్రగ్స్ కనిపించడంతో వారు ఆశ్చర్యానికి గురయ్యారు. చెడు వ్యసనాలను మాన్పించేందుకు కొందరు విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చామని, డ్రగ్స్ వాడేయడం మానేస్తామని చెప్పిన ఆ విద్యార్థులు అవి ఎక్కడి నుంచి వస్తున్నాయని అడిగితే నోరు విప్పలేదని కౌన్సిలర్ అంజుదాస్ చెప్పారు. 13ఏళ్లు పైబడిన చాలా మంది విద్యార్థినులకు డ్రగ్స్‌ను వారి బాయ్‌ఫ్రెండ్స్ అలవాటు చేశారని, లైంగిక వాంఛ తీర్చుకునేందుకు ఇలాంటి దురలవాట్లను వాడుకున్నారని వెల్లడించారు. తల్లిదండ్రులు ఈ విషయంలో జాగ్రత్త వహించి తమ పిల్లలను గమనిస్తూ ఉండాలని హెచ్చరించారు. తరచూ పిల్లల బ్యాగులు చెక్ చేయడం, వారి మానసిక, శారీరక ప్రవర్తనపై దృష్టి పెట్టాలని సూచించారు.

## జొమాటో సంచలన నిర్ణయం..

(మొదటిపేజీ తరువాయి)

ఈ మందగమనం ఎవరూ ఊహించినది. ఇది మా వ్యాపార వృద్ధిపై పెద్దగా ప్రభావం చూపించకపోవచ్చు. కానీ, కంపెనీ నిర్దేశించుకున్న దీర్ఘకాల లక్ష్యాలను అందుకోవడం ఎంతో ముఖ్యం. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని జొమాటో వెల్లడించింది. సేవలు నిలిపివేసిన నగరాల జాబితాను మాత్రం జొమాటో వెల్లడించలేదు. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ రూ.346.6 కోట్ల నష్టాలను నమోదు చేసింది. గత అక్టోబర్ నుంచి ఫుడ్ డెలివరీ రంగంలో వ్యాపారం మందకొడిగా సాగడమే ఇందుకు ప్రధాన కారణమని జొమాటో భావిస్తోంది. ఈ ప్రభావం దేశవ్యాప్తంగా ఉన్నప్పటికీ, ప్రధానంగా 8 నగరాల్లో ఎక్కువగా ఉందని నివేదికలో పేర్కొంది. ఆర్థిక మాంద్యం కారణంగా టెక్ సంస్థల్లో ఉద్యోగాలు కోల్పోయిన వారికి తమ సంస్థలో ఉద్యోగాలిస్తామని గత నెలలో జొమాటో సీఈవో దీపిందర్ గోయల్ ప్రకటించారు. వివిధ విభాగాల్లో 800 మందిని నియమించుకుంటామని తెలిపారు. ఈ ప్రకటనపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. గతేడాది చివరి రెండు నెలల్లో పనితీరు ఆధారంగా సంస్థలో మూడు శాతం సిబ్బందిని తొలగించి, ఇప్పుడ నియామకాలు చేపట్టడం మార్కెట్ గిమ్మిక్ అని పలువురు సామాజిక మాధ్యమాల్లో వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో కంపెనీ 225 నగరాల్లో సేవలు నిలిపివేయడం వల్ల మరింత మంది ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఏపీ కొత్త గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్

(మొదటిపేజీ తరువాయి)

ఛత్రపతి శివాజీపై చేసిన వ్యాఖ్యలైతే మహారాష్ట్రలో ఉద్రిక్తతకు దారితీశాయి. దీంతో ఆయన పదవి నుంచి వైదొలగాలని నిర్ణయించి, ప్రధాని మోదీకి లేఖ రాశారు.

### ఎవరీ జస్టిస్ అబ్దుల్ నజీర్!

ఏపీకి మూడో గవర్నర్‌గా రానున్న సయ్యద్ అబ్దుల్ నజీర్ సుప్రీంకోర్టు మాజీ జడ్జి. గత నెల జనవరిలో పదవీ విరమణ చేశారు. 1958 జనవరి 5న కర్ణాటకలోని బెలువాయిలో జన్మించారు. ఆయన తండ్రి పేరు ఫకీర్ సాహెబ్. ముడబిద్రి ప్రాంతంలోని మహవీర కళాశాలలో బీకాం డిగ్రీ పూర్తి చేసిన ఆయన మంగళూరులోని కొడియాల్బైల్లోని ఎస్డీఎమ్ కళాశాల నుంచి న్యాయ పట్టా పొందారు.

1983లో న్యాయవాదిగా నమోదు చేసుకుని కర్ణాటక హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. 2003 మే నెలలో కర్ణాటక హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనంతరం అదే హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2017 ఫిబ్రవరి 17న నజీర్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేయకుండానే దేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రమోషన్ పొందిన మూడో న్యాయమూర్తి నజీర్ కావడం విశేషం.

### కీలక తీర్పులు

సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నజీర్ పలు కీలక తీర్పులను వెల్లడించారు. ట్రిపుల్ తలాక్, అయోధ్య-బాబ్రీ మసీదు వివాదం, నోట్ల రద్దు, గోప్యత హక్కు వంటి కేసుల్లో తీర్పు వెలువరించిన ధర్మాసనంలో ఆయన ఒకరు. 2017లో వివాదాస్పద ట్రిపుల్ తలాక్ కేసును విచారించిన బహుళ ధర్మాసనంలో జస్టిస్ అబ్దుల్ నజీర్ ఏకైక మైనారిటీ న్యాయమూర్తి. ముస్లిం షరియా చట్టం ప్రకారం ట్రిపుల్ తలాక్ అనుమతించబడుతుందని నజీర్తో పాటు మరో న్యాయమూర్తి సమర్థించారు. అయితే బెంచ్లో 3:2 మెజారిటీతో ట్రిపుల్ తలాక్ చెప్పడాన్ని చట్ట విరుద్ధంగా ప్రకటించడంతో ఈ కేసు వీగిపోయింది.

### అయోధ్య రామమందిరంపై తీర్పు

2019లో అయోధ్య వివాదంపై చారిత్రాత్మక తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టు అయిదుగురు న్యాయమూర్తుల బెంచ్లో జస్టిస్ నజీర్ కూడా సభ్యుడు. ధర్మాసనంలోని అయిదుగురు జడ్జీలు అయోధ్యలో రామమందిరం నిర్మాణానికి అనుకూలంగానే తీర్పునిచ్చారు. అయితే రిటైర్మెంట్కు కొన్ని నెలల ముందు జస్టిస్ నజీర్ రాజ్యాంగ ధర్మాసనంలో భాగంగా ఉన్నారు. ఆయన నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం 2016లో రూ.500, 1000 నోట్ల రద్దుకు సంబంధించిన కేసులను విచారించింది. జనవరి 4న రిటైర్మెంట్ అవ్వగా.. నజీర్ను కేంద్ర ప్రభుత్వం గవర్నర్ పదవికి సిఫారసు చేయగా రాష్ట్రపతి ఆమోదం తెలిపారు.

### మొత్తం గవర్నర్ల జాబితా..

1. ఏపీ - సుప్రీంకోర్టు మాజీ జడ్జి సయ్యద్ అబ్దుల్ నజీర్
2. ఛత్తీస్‌గఢ్ - బిశ్వభూషణ్ హరిచందన్
3. మహారాష్ట్ర - రమేష్
4. సిక్కిం - లక్ష్మణ్ ప్రసాద్
5. అరుణాచల్ ప్రదేశ్ - త్రివిక్రమ్ పర్నాయక్
6. జార్ఖండ్ - రాధాకృష్ణన్
7. అస్సాం - గులాబ్‌చంద్ కటారియా
8. హిమాచల్‌ప్రదేశ్ - శివప్రసాద్ శుక్లా
9. మణిపూర్ - అనసూయ
10. లడఖ్ - బీడీ మిశ్రా
11. నాగాలాండ్ - గణేషన్
12. మేఘాలయ - చౌహాన్
13. బిహార్ - రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్

### రాష్ట్రం మరింత పురోగమిస్తుంది: సీఎం జగన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన గవర్నర్‌గా నియమితులైన రిటైర్డ్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ నాయకత్వంలో రాష్ట్రం మరింత పురోగమిస్తుందని సీఎం జగన్ ఆశాభావం వ్యక్తం చేశారు. జస్టిస్ నజీర్‌అనుభవం ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేయడంలోనూ, రాష్ట్రానికి చక్కటి మార్గనిర్దేశం చేయడంలోనూ ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. ఇక చత్తీస్‌గఢ్ గవర్నర్‌గా నియమితులైన బిశ్వభూషణ్ హరిచందన్‌కు సీఎం జగన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఏపీ గవర్నర్‌గా బిశ్వభూషణ్ అందించిన సేవలను కొనియాడారు. రాష్ట్రం ప్రగతి పథంలో పయనించేందుకు గవర్నర్ బిశ్వభూషణ్ మరువలేని సహకారం అందించారన్నారు సీఎం జగన్.

### విజయవంతం కావాలి: చంద్రబాబు

ఏపీ నూతన గవర్నర్‌గా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి సయ్యద్ అబ్దుల్ నజీర్ నియమితులైన సంగతి తెలిసిందే. దీనిపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు స్పందించారు. ఏపీ గవర్నర్‌గా బాధ్యతలు అందుకోబోతున్న అబ్దుల్ నజీర్ గారికి హార్దిక శుభాకాంక్షలు అంటూ ట్వీట్ చేశారు. అబ్దుల్ నజీర్ చిత్తశుద్ధి, నిజాయతీ ఉన్న వ్యక్తిగా గుర్తింపు పొందారని, రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రజస్వామ్య విలువలను కాపాడడంలో కచ్చితంగా ఆయన ముందుంటారని భావిస్తున్నానని తెలిపారు. పదవిలో ఆయన విజయవంతంగా కొనసాగాలని కోరుకుంటున్నట్టు వెల్లడించారు.

# దేశంలోనే అతిపెద్ద ఎక్స్‌ప్రెస్ వే

(మొదటిపేజీ తరువాయి)



ప్రధాన మంత్రి అన్నారు. ఆయన రిమోట్ బటన్‌ను నొక్కి తొలిదశను ప్రారంభించారు. సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ అనేది దేశం కోసం తమ మంత్రమని, దానిని అనుసరిస్తూనే 'సమర్థ్ భారత్' చేస్తున్నామని ప్రధాన మంత్రి అన్నారు, ఎక్స్‌ప్రెస్ వే అభివృద్ధి చెందుతున్న భారతదేశానికి అద్భుతమైన చిత్రమని అన్నారు. ప్రభుత్వం హైవే ప్రాజెక్టులు, ఓడరేవులు, రైల్వేలు, ఆప్టికల్ ఫైబర్, మెడికల్ కాలేజీలను తెరిచినప్పుడు వ్యాపారులు, చిన్న దుకాణదారులు, పరిశ్రమలకు బలం చేకూరుతుందని ప్రధాని మోదీ అన్నారు. పని కోసం ఢిల్లీకి వెళ్లే వారు ఇప్పుడు తమ పనిని ముగించుకుని సాయంత్రం ఇంటికి తిరిగి రావచ్చని, ఎక్స్‌ప్రెస్‌వే చుట్టూ గ్రామీణ 'హట్‌లు' అభివృద్ధి చేయబడుతున్నాయి, ఇక్కడ స్థానిక కళాకారులు తమ వస్తువులను విక్రయించవచ్చు.

ఈ ఎక్స్‌ప్రెస్‌వే వల్ల సరిస్కా నేషనల్ పార్క్, కియోలాడియో నేషనల్ పార్క్, రణతంబోర్ నేషనల్ పార్క్‌తో పాటు జైపూర్, అజ్మీర్ వంటి నగరాలకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. రాజస్థాన్ ఇప్పటికే పర్యాటక రంగానికి ప్రసిద్ధి చెందిందని, కొత్త మౌలిక సదుపాయాల ప్రాజెక్టుతో ఆకర్షణ మరింత పెరుగుతుందని ప్రధాన మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర సహాయ మంత్రి వీకే సింగ్, కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్, ఇతర నేతలు పాల్గొన్నారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ వీడియో లింక్ ద్వారా కార్యక్రమంలో ప్రసంగించారు. జైపూర్‌లోని ముఖ్యమంత్రి నివాసం నుంచి గెహ్లాట్ కార్యక్రమంలో పాల్గొనగా, ఖట్టర్ నుహ్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమం నుంచి ప్రసంగించారు.

భారతదేశంలో అత్యంత పొడవైన ఎక్స్‌ప్రెస్‌వే మొదటి దశ ఎన్నికలకు ముందు ప్రజల కోసం ప్రారంభం కావడం గమనార్హం. గ్రాండ్ ఎక్స్‌ప్రెస్ వే జాతీయ రాజధాని నుంచి ఆర్థిక రాజధాని ముంబైకి ప్రయాణ సమయాన్ని సగానికి తగ్గించి కేవలం 12 గంటల్లో వచ్చేలా చేస్తుంది. ఎనిమిది లేన్ల వెడల్పు, దాదాపు 1,400 కిలోమీటర్ల పొడవుతో, ఇది ఒక లక్ష కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో నిర్మించబడింది. ఇది 12 లేన్లకు అనుగుణంగా విస్తరించదగినది. గుజరాత్ నుండి మహారాష్ట్ర వరకు భారతదేశంలోని ఐదు కీలక రాష్ట్రాలను అనుసంధానించే లక్ష్యంతో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్, ఇంజనీరింగ్ అద్భుతంగా ఊహించబడింది.

ఎలక్ట్రిక్ వాహనం కోసం ఛార్జింగ్ స్టేషన్లు, హెలిప్యాడ్లు, ట్రామా సెంటర్లు, ఎలక్ట్రిక్ వాహనాల కోసం ప్రత్యేక లేన్ల వరకు దారి పక్కనే ఉన్న సౌకర్యాలతో, జంతువుల ఓవర్‌పాస్‌లు, వన్యప్రాణుల క్రాసింగ్‌లను కలిగి ఉన్న హైవేలలో ఆసియాలో ఇదే మొదటిది కావడం గమనార్హం. ప్రమాదం లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం ప్రతి రెండు కిలోమీటర్లకు ఎస్వోఎస్ స్టేషన్లు కూడా ఉన్నాయి. సోహ్నా-దౌసా స్ట్రెచ్‌ను ప్రారంభించడం వల్ల హర్యానాలోని గురుగ్రామ్, సోహ్నా, నూహ్, మేవాత్, రాజస్థాన్‌లోని అల్వార్, దౌసాలను మెగా ఎక్స్‌ప్రెస్‌వేకి కలుపుతుంది. ఢిల్లీ-దౌసా స్ట్రెచ్‌లో ఎనిమిది ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు ఉన్నాయి. అన్ని వాహనాలకు 120 కేఎంపీహెచ్ గరిష్ఠ వేగంతో, ఈ రహదారి ప్రతి సంవత్సరం దాదాపు 300 మిలియన్ లీటర్ల ఇంధనాన్ని, 800 మిలియన్ కిలోగ్రాముల కర్బన ఉద్గారాలను ఆదా చేస్తుంది. హైవే మొత్తం ఆటోమేటిక్ టోల్ బూత్‌లను కలిగి ఉంది. టోల్ ట్యాక్స్ ఒక్కసారి మాత్రమే తీసివేయబడుతుంది. ఒకరు హైవేలోకి ప్రవేశించిన క్షణం నుండి వారు నిష్క్రమించే వరకు ఇది లెక్కించబడుతుంది. 220 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ-జైపూర్ ప్రయాణానికి టోల్ ట్యాక్స్ రూ.70, ఇది కిలోమీటరుకు 35 పైసలుగా నిర్ణయించారు.

2019 మార్చి 9న ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం శంకుస్థాపన చేసింది. ఢిల్లీతో పాటు మధ్యలో అయిదు రాష్ట్రాలను (రాజస్థాన్, హరియాణా, మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర) దాటుతూ ఈ రహదారి వెళుతోంది. జైపూర్, అజ్మేర్, కోటా, ఉదయ్‌పూర్, చిత్తోర్‌గఢ్, భోపాల్, ఇండోర్, ఉజ్జయిని, అహ్మదాబాద్, సూరత్, వడోదరా లాంటి ప్రధాన పట్టణాలను కలుపుతుంది. ఈ రహదారి నిర్మాణం కోసం అయిదు రాష్ట్రాల్లోని 15 వేల హెక్టార్ల భూమిని సమీకరించారు. ఈ ఏడాది చివరికల్లా ఈ హైవే పూర్తిగా అందుబాటులోకి వస్తుందని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది.

### అమెరికా స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం: గడ్కరీ

ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో 2024 చివరి నాటికి దేశంలోని రోడ్డు మౌలిక సదుపాయాలను అమెరికా స్థాయికి తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని కేంద్ర రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. రాజస్థాన్‌లోని దౌసాలో హైవే మొదటి దశ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చేలా కొత్త ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేలను నిర్మించినట్లు తెలిపారు. స్వావలంబనతో కూడిన భారతదేశంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మోదీ ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. '2024 చివరి నాటికి మోదీ సారథ్యంలో అమెరికాతో సమానంగా దేశ రహదారి మౌలిక సదుపాయాలను కల్పించేందుకు మా వంతు ప్రయత్నం చేస్తాం' అని కేంద్ర మంత్రి చెప్పారు. సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలనేది ప్రధాని మోదీ కల అని అన్నారు. పైన పేర్కొన్నట్లుగా మూడు రంగాల్లో వెనుకబడిన 500 బ్లాకులను గుర్తించినట్లు చెప్పిన గడ్కరీ..ఈ రహదారి మార్గం వెనుకబడిన ప్రాంతాల గుండా వెళుతోందని.. తద్వారా ఈ ఏరియాలకు హైవే ఒక గ్రోత్ ఇంజిన్గా మారుతుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎలక్ట్రిక్ వెహికల్స్ నడిచేందుకు వీలుగా జైపూర్ - ఢిల్లీ మధ్య ఎలక్ట్రిక్ కేబుల్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు.

# తెగని నెల్లూరు పంచాయితీ

(మొదటిపేజీ తరువాయి)

లేవదీయడం రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపింది. పార్టీ అగ్ర నాయకత్వానికి కంటి మీద కునుకు లేకుండా చేశారా ఇద్దరు నాయకులు.ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గానికి సీనియర్ శాసన సభ్యుడు ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు రూరల్ కు చెందిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి- ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై తిరుగుబాటు చేశారు. సొంత పార్టీ ప్రభుత్వ పనితీరును తప్పుపట్టారు. తొలుత ఆనం రామనారాయణ రెడ్డి.. అధికార పార్టీపై తిరుగుబాటు బావుటా లేవదీశారు. ప్రభుత్వంపై బహిరంగంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ పెద్దలనూ విమర్శించారు. అధికార యంత్రాంగాన్నీ తప్పుపట్టారు. మంత్రి పదవి లభించకపోవడం వల్లే ఆయన పార్టీకి వ్యతిరేకంగా గళం విప్పారనే విషయం బహిరంగ రహస్యమే. ఇప్పుడు అదే బాటలో నెల్లూరు రూరల్ శాసన సభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నడిచారు. వైఎస్ఆర్సీపీలో ఫైర్ బ్రాండ్ నేతగా ముద్ర ఉన్న ఆయన- జిల్లా అధికార యంత్రాంగంపై తరచూ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తోన్న నేపథ్యంలో ఆయనను వైఎస్ జగన్ క్యాంప్ కార్యాలయానికి పిలిపించుకుని మాట్లాడటం, అసంతృప్తిని వ్యక్తం చేయడానికి గల కారణాలను అడిగి తెలుసుకోవడం.. అవేవీ ఫలించకపోవడం వల్ల పార్టీకి దూరం కావడం అన్నీ చకచకా జరిగిపోయాయి. ఇప్పుడు తాజాగా నెల్లూరు జిల్లాకే చెందిన మరో సీనియర్ నాయకుడు పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారు. ఆయనే కేతంరెడ్డి వినోద్ రెడ్డి. జనసేన పార్టీ సీనియర్ నాయకుడు. నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్ ఛార్జ్. ఆయన ఇప్పుడు పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. ఈ మేరకు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి ప్రకటించారు. పార్టీ నిర్దేశించిన క్రమశిక్షణ నిబంధనలను ఉల్లంఘించిన నేపథ్యంలో కేతిరెడ్డి వినోద్ రెడ్డిని సస్పెండ్ చేసినట్లు చెప్పారు. జనసేన పార్టీ అభ్యర్థిగా నెల్లూరు సిటీ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. మూడో స్థానంలో నిలిచారు. 5,503 ఓట్లు ఆయనకు పోల్ అయ్యాయి. ఓటమి తరువాత ఆయన కుంగిపోలేదు. ఆయన పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ వస్తోన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లల్లో విస్తతంగా పర్యటించారు. జనసేన పార్టీని ప్రజలకు చేరువ చేసే ప్రయత్నంలో ఉన్నారు. ఈ క్రమంలో 56వ డివిజన్‌లో పర్యటిస్తోన్న సమయంలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి అనుచరులు గొడవ పడటమే ఈ సస్పెన్షన్‌కు కారణమని తెలుస్తోంది. స్థానికులతో వాగ్వివాదానికి దిగినట్లు ఫిర్యాదులు అందాయని, కేతంరెడ్డి వారిని వారించే ప్రయత్నం కూడా చేయనట్లు సమాచారం రావడాన్ని క్రమశిక్షణ ఉల్లంఘనగా భావించినట్లు చెబుతున్నారు.

## ఆల్‌టైం రికార్డు సృష్టించిన చికెన్ ధర..

(మొదటిపేజీ తరువాయి)

తెలిపింది. కోళ్ల ఫీడ్‌కు తీవ్ర కొరత ఏర్పడిందని, అందుకే పౌల్ట్రీ వ్యాపారులు బిజినెస్ నిలిపివేశారని చెప్పింది. ప్రస్తుతం కరాచీలో కేజీ చికెన్ ధర రూ.720గా ఉంది. ఇస్లామాబాద్, రావల్పిండి, సహా ఇతర నగరాల్లో ఈ ధర రూ.700-705గా ఉంది. పాకిస్తాన్‌లో రెండో పాపులర్ సిటీ అయిన లాహోర్‌లో కేజీ చికెన్ను రూ.550-600 మధ్య విక్రయిస్తున్నారు. చరిత్రలో కనీవినీ ఎరుగుని ఈ ధరలు చూసి చికెన్ ప్రియులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధరలు ఎక్కువగా ఉండటం వల్ల ప్రోటీన్లు పుష్కలంగా చికెన్ను తినలేకపోతున్నామని చెబుతున్నారు. కోళ్లకు అందించే ఫీడ్కు కొరత ఎందుకు ఏర్పడిందనే విషయంపై ప్రభుత్వం విచారణ చేపట్టింది. చికెన్ ధరలను తగ్గించి ప్రజలకు ఊరటనిచ్చే ప్రయత్నం చేస్తోంది. పౌల్ట్రీ పరిశ్రమ పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థలో చాలా ముఖ్యమైన భాగం. దాని సరఫరా గొలుసుకు ఏవైనా అంతరాయాలు ఏర్పడితే దేశ ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని పాక్ మీడియా పేర్కొంది.

## చేసిన దానికి అనుభవించక తప్పదు..

(మొదటిపేజీ తరువాయి)



వ్యాఖ్యల వీడియోను పంచుకున్నారు. ఏపీలో వైసీపీ అరాచక పాలనపై జస్టిస్ గోపాలగౌడ చేసిన వ్యాఖ్యలను అధికారులు సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. ఏపీలో అధికారులు వైసీపీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్న తీరును అత్యున్నతస్థాయిలో ఉన్న వ్యక్తులు స్పష్టంగా గమనిస్తున్నారని పవన్ పేర్కొన్నా రు. కర్మ సిద్ధాంతం అనేది ఒకటుంటుందని, చేసినదానికి అనుభవించక తప్పదని స్పష్టం చేశారు. 'మీరు ఏ విత్తనం వస్తే ఆ పంటే పండుతుంది. వైసీపీ ప్రభుత్వాన్ని గుడ్డిగా సపోర్ట్ చేస్తున్న ప్రతి అధికారి ఈ కర్మ సిద్ధాంతాన్ని అర్థం చేసుకుంటారని భావిస్తున్నాను' అంటూ పవన్ ట్వీట్ చేశారు.

## ఢిల్లీ వేదికగా మరోసారి రైతు పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. ప్రాంతం, భాషలు వేరైనా రైతుల కష్టం, కన్నీళ్లు ఒక్కటేనన్నారు. విజయవాడలో జరిగిన రైతు గర్జన సదస్సులో పాల్గొన్న టికాయత్.. కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. 3 వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా దిల్లీలో జరిగిన రైతు పోరాటంలో ఏపీ నాయకులే ముఖ్య భూమిక పోషించారని గుర్తు చేశారు. దేశంలో రైతుకు గిట్టుబాటు ధరలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కశ్మీర్లో యాపిల్ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, మార్కెట్లో మాత్రం కిలో యాపిల్ రూ.500లకు కొనుగోలు చేయాల్సి వస్తుందని చెప్పారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులను ఎందుకు అమలు చేయడం లేదని కేంద్రాన్ని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా కార్పొరేట్ వర్గాలు రైతుల నుంచి భూములు లాక్కుంటున్నాయని మండిపడ్డారు. పదేళ్ల తర్వాత దేశంలో డీజిల్ వాహనాలు లేకుండా చేసే కుట్ర జరుగుతోందని టికాయత్ అనుమానం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గోపాలగౌడ, సీపీఎం నేత మధు, సినీనటుడు నారాయణ మూర్తి, అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షుడు రావుల వెంకయ్య, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బి.వెంకట్ తదితరులు సదస్సులో పాల్గొన్నారు.

## నన్ను పెళ్లి చేసుకుంటే బతికిస్తా..

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): ఓ బాబా పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని హైదరాబాద్ లంగర్ హౌస్ పోలీస్‌స్టేషన్లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్ టోలిచౌక్‌కు చెందిన ఓ యువతి నెల్లూరులోని ఓ దర్గాకు చెందిన హఫీజ్ పాషా (బాబా) వద్ద ట్రీట్మెంట్ కోసం వెళ్లింది. ఆమెకు దెయ్యం పట్టిందని, ఆరోగ్య పరిస్థితి బాగోలేదని కుటుంబ సభ్యులను బాబా నమ్మించాడు. దాదాపు మూడేళ్ల నుంచి చికిత్స తీసుకుంటున్నా ఆమె ఆరోగ్యం మెరుగుపడలేదు. మరి కొన్ని రోజుల్లో మీ అమ్మాయి చనిపోతుందని ఆమె కుటుంబ సభ్యులను భయపెట్టాడు. పెళ్లి చేసుకుని ఆమె ప్రాణాలు కాపాడుకుంటానని నమ్మించడంతో యువతి బంధువులు బాబాతో పెళ్లికి అంగీకరించారు. ఈనెల 11న హైదరాబాద్ టోలిచౌక్‌లోని ఓ ఫంక్షన్ హాల్లో పెళ్లికి ఏర్పాట్లు చేశారు. కానీ, వరుడు(బాబా) రాకపోవడంతో అనుమానం వచ్చి అతని బంధువులను సంప్రదించగా అనారోగ్యంతో ఉన్నాడని చెప్పారు. దీంతో యువతి కుటుంబ సభ్యులకు బాబా ప్రవర్తనపై అనుమానం వచ్చి ఆరాతీయగా గతలో అనేక మందిని పెళ్లి చేసుకున్నట్టు తెలిసింది. నెల్లూరులోని వివిధ పోలీస్ స్టేషన్లలో హఫీజ్ పాషాపై 13 కేసులు ఉన్నాయని తెలిసిందని యువతి బంధువులు తెలిపారు. దీంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని లంగర్హౌస్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటికే బాబాకు ఏడు పెళ్లిళ్లు జరిగినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.

## క్షుద్ర శక్తుల కోసం హత్య..

(మొదటిపేజీ తరువాయి)

క్షుద్రపూజలు నిర్వహిస్తున్నారు. కాగా శిష్యుడు తంత్ర-మంత్ర విద్యలో గురువును మించిన శక్తులు పొందాలనుకున్నాడు. అంతే.. అర్ధరాత్రి గురువుతో కలిసి స్మశానంలో క్షుద్రపూజలు చేసేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో గురువు బసంత్‌ను చంపి అతడి రక్తం తాగితే తనకు క్షుద్రపూజలు చేసే శక్తులు తనకూ వస్తాయని భావించాడు. బసంత్ క్షుద్రపూజలు చేస్తుండగా అతనిపై దాడి చేశాడు. ఓ పెద్ద కర్రతో గురువు తలపై బలంగా కొట్టాడు. ఆ తర్వాత గురువు రక్తం బయటకు రాగానే.. రక్తం తాగడం ప్రారంభించాడు. ఆ తర్వాత గురువు గారి ప్రైవేట్ భాగంలో కర్ర పెట్టి కాల్చాడు. అనంతరం గురువు మృతదేహాన్ని దహనం చేశాడు. పాక్షికంగా కాలిన మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని నిందితుణ్ని అరెస్టు చేసినట్లు ధామ్తరీ పోలీసులు తెలిపారు. బాధితుడి బంధువు దేవేంద్ర సాహు నయాపారా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా హత్య చేసినట్లు అంగీకరించాడు. తంత్ర సాధన చేస్తున్నప్పుడు ఆ వ్యక్తిని చంపి, అతని రక్తాన్ని తాగితే, తంత్ర సాధక్‌కు ఆ శక్తులన్నీ లభిస్తాయని ఒక సాధువు చెప్పాడని అందుకే అలా చేశానని రౌనక్ సింగ్ ఛబ్రా వెల్లడించాడు.

# రాష్ట్రంలో రూ.3520 కోట్లతో 9 ఫిషింగ్ హార్బర్లు

- ప్రారంభానికి జువ్వలదిన్నె హార్బర్ సిద్ధం
- ఎంపీ విజయసాయి రెడ్డి



విజయవాడ, ఫిబ్రవరి 12: మనం బ్యూరో: రాష్ట్రంలో 3520.56 కోట్లతో 9 ఫిషింగ్ హార్బర్లు ఏర్పాటు కానున్నట్లు రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ఆదివారం పలు అంశాలను వెల్లడించారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభానికి తుదిమెరుగులు దిద్దుకుంటోందని అలాగే ఉప్పాడ, నిజాంపట్నం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్లు నిర్మాణం శరవేగంగా జరుగుతోందని అన్నారు. భారీ బోట్ల రాకకోసం బ్రేక్ వాటర్ ఛానల్ నిర్మాణం పూర్తయినట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మత్స్యకారుల జీవితాల్లో కొత్త వెలుగులు వచ్చాయని, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణంతో 60,858 మత్స్యకార కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.

**విద్యాలయాలుగా ఆర్బీకేలు**

రైతు భరోసా కేంద్రాలు విద్యాలయాలు మారనున్నాయని, యూనివర్సిటీల్లో పాఠ్యాంశంగా ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రభుత్వం సిలబస్ లో చేర్చిందని విజయసాయి రెడ్డి అన్నారు. డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఆర్బీకేల్లో ఇంటర్న్ షిప్ కల్పించనున్నారని, నెల నుంచి ఐదు నెలలపాటు వీటి కేంద్రంగానే పాఠాలు నేర్పించనున్నట్లు తెలిపారు.

**వ్యవసాయ స్టార్ట్ అప్స్‌ను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి**

దేశంలో వ్యవసాయ స్టార్ట్ అప్స్ ను పెద్ద ఎత్తున ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని విజయసాయి రెడ్డి అభిప్రాయపడ్డారు. వ్యవసాయ క్షేత్రంలో మట్టి పరీక్షలు నిర్వహించడం నుండి పంటను మార్కెటింగ్ చేసేవరకు ప్రయోగాలు, ఉపాధి, వ్యాపారాలకు అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ రంగానికి సంబంధించి అనేక సమస్యలు స్టార్ట్ అప్స్ ను ప్రోత్సహించడం ద్వారా పరిష్కారం కాగలవని అన్నారు.

**ఏపీ కొత్త గవర్నర్‌కు అభినందనలు**

ఏపీ కొత్త గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ కు అభినందనలు తెలియజేస్తున్నానని, ఆయన విశేష అనుభవం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ప్రజలకు ఎంతగానో సహాయపడుతుందని విజయసాయి రెడ్డి తెలిపారు. ఆయన పదవీ కాలం విజయవంతంగా సాగాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు.

## మహా శివరాత్రి గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



డుంబ్రిగుడ/హుకుంపేట, ఫిబ్రవరి 12, మనం న్యూస్: అల్లూరి జిల్లా హుకుంపేట మండలం మఠం పంచాయతీలోని ప్రముఖ పుణ్య క్షేత్రం మత్స్య గుండం మహా శివరాత్రి జాతర గోడ పత్రికను అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆవిష్కరించారు. ఆదివారం కుటుంబ సమేతంగా శ్రీ మత్స్య లింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతు ప్రశాంత, ఆధ్యాత్మికతకు నెలవుగా మత్స్యగుండం దేవాలయం ఉందన్నారు. ఈ నెల 17,18,19న మూడు రోజులు జరిగే మహా శివరాత్రికి వచ్చే భక్తులకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు, జేబు దొంగతనాల ఇబ్బందులు, లోతు వున్నా గెడ్డ వైపు భక్తులు వెళ్లకుండా చూడాలని ఉత్సవ కమిటీతో సమన్వయం చేసుకుంటూ జాతరను విజయవంతం చెయ్యాలని పాడేరు సిఐ సుధాకర్, హుకుంపేట ఎస్ఐ సతీష్ లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్ శాంత కుమారి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఏం. సింహ చలం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఏం.గోపాల పాత్రుడు, కోశాధికారి ఏం. రాంబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు పీ మత్స్య కొండ బాబు, ఎ బాలయ్య, సెక్రటరీలు ఏం ఈశ్వర్ నాయుడు, సిహెచ్ హరినాథ్, గ్రామ పెద్దలు టీ. అప్పారావు, ఎస్ సింహ చలం, టీ రామ్ బాబు, మహిళ పోలీస్ సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

## నోరూరిస్తున్న కంచేడు పూల కూర..!

**ఈ పూల సేకరణలో గిరిజనులు అధిక ప్రాధాన్యం..!!**



డుంబ్రిగుడ, ఫిబ్రవరి 12, మనం న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజనులకు కంచేడు పూల కూర నోరురిస్తున్నాయి. ఈ ఫిబ్రవరి, మార్చి రెండు నెలల్లో గిరిజన గ్రామాల్లోని అటవీ ప్రాంతంలో ఈ కంచేడు పూల చెట్లు ఎక్కువగా పూలు వికసిస్తుంటాయి. ఈ పూల చెట్లును చుస్తే ఎంతో అందంగా ఉండటమే కాకుండా ఈ పూలను గిరిజనులు కూర వండుకుని తింటారు. ఈ పూల కూరని గిరిజనులు ఎక్కువగా వారు పండించిన కందులు (రాజ్మా, రాజ్మా వైట్, బొబ్బర్లు) వంటి వాటిని కలిపి వండుకుం టారు. దీంతో ఆ కూరకు మరింత రుచిగా ఉంటుందని గిరిజనులు అభిప్రా యం వ్యక్తం చేస్తున్నారు. ఈ కంచేడు పూల కూరకు రుచితో పాటు మంచి పోషక పదార్థాలు ఎక్కువగా ఉంటాయని గిరిజన ప్రాంత పూర్వీకులు అభి వర్ణించారు. ఇదిలా ఉంటే ఈ కంచేడు పూలను గిరిజన గ్రామాల సమీప అడవికి వెళ్ళి సేకరించి తెచ్చుకుని వాటిని ఒక పది నిమిషాలు పాటు ఉడక బెట్టి బాగా ఆరబెట్టి (వరుగులుగా) ఏడాది పొడవునా దాచుకుని తింటారు. అందుకే ఈ కంచేడు పూల సేకరణకు గిరిజనులు అధిక ప్రాధాన్యం ఇస్తారు. ఏది ఏమైనా గిరిజనులు ఈ కూరను లొట్టలేసుకొని తింటారు అని చెప్పనక్కర్లేదు.

## అన్నదానం ట్రస్టుకు విరాళాలు



మామిడికుదురు, ఫిబ్రవరి 12, మనం న్యూస్: కాకినాడ వాస్తవ్యులు విశ్వవింగ్స్ ఓవర్ సీస్ కంపెనీ వారి కుమారుడు దిగుమర్తి తత్వ షణ్ముక్ వారి పుట్టిన రోజు ప్రతి సంవత్సరం జూన్-12 వ తేదీన అన్నదానం జరిపించు నిమిత్తం ఆదివారం (100,000/-) రూపాయలు అప్పనపల్లి,శ్రీ బాల బాలాజీ స్వామి వారి శాశ్వత నిత్య అన్నదాన ట్రస్ట్ కు విరాళంగా ఇచ్చారు. హైదరాబాద్ వాస్తవ్యులు . గుబ్బల నాగేశ్వరరావు వీర వెంకట సత్యనారాయణమ్మ దంపతులు కుమారుడు చి,, గంగాధర్ నాగ సాయి పుట్టిన రోజు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి-10 వ తేదీన అన్నదానం జరిపించు నిమిత్తం (10,116/-) రూపాయలు అప్పనపల్లి,శ్రీ బాల బాలాజీ స్వామి వారి శాశ్వత నిత్య అన్నదాన ట్రస్ట్ కు విరాళంగా ఇచ్చారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, భద్రాచలం శాఖ పూర్వ ఉద్యోగుల సంఘం వారు ప్రతి సంవత్సరం శ్రీ బాల బాలాజీ స్వామి వారి కళ్యాణం (జేష్ఠ శుద్ధ ఏకాదశి) రోజున అన్నదానం జరిపించు నిమిత్తం (10,000/-) రూపాయలు అప్పనపల్లి,శ్రీ బాల బాలాజీ స్వామి వారి శాశ్వత నిత్య అన్నదాన ట్రస్ట్ కు విరాళంగా ఇచ్చారు విజయవాడ వాస్తవ్యులు శ్రీ. పిశుపాటి వెంకట శేష రవి కుమార్ వారి కుమారుడు చి,, అఖిలేష్ శాస్త్రి వారి పుట్టిన రోజు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి-18 వ తేదీన అన్నదానం జరిపించు నిమిత్తం (10,000/-) రూపాయలు అప్పనపల్లి,శ్రీ బాల బాలాజీ స్వామి వారి శాశ్వత నిత్య అన్నదాన ట్రస్ట్ కు విరాళంగా ఇచ్చారు. వారికి ఆలయ కార్యనిర్వాణాధికారి (ఇన్ ఛార్జ్) .మాచిరాజు లక్ష్మీనారాయణ మరియు ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ ధర్మకర్తల మండలి సభ్యులు . చిట్టాల సత్తిబాబు గారు, గూటం శ్రీను , కొమ్ముల సూరిబాబు , ఆలయ ఉప ప్రధాన అర్చకులు మద్దాలి తిరుమల శింగరాచార్యులు స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదంలు అందజేశారని ఆలయ కార్యనిర్వహణాధికారి (ఇన్ ఛార్జ్) .మాచిరాజు లక్ష్మీనారాయణ తెలియజేశారు.

## ఘనంగా సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవం



కాట్రేనికోన, ఫిబ్రవరి 12, మనం న్యూస్: ముమ్మిడివరం మండలం చెయ్యేరు గున్నేపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా ఆదివారం తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది తెల్లవారుజాము నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి తరలివెళ్లారు . అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. భారీ అన్న సమాధాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు శక్తి వేశాలు ఆకట్టుకున్నాయి. ఘనంగా ఊరేగింపు నిర్వహించారు భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ముమ్మిడివరం ఎస్ఐ కే సురేష్ బాబు ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు భక్తుల రద్దీ అధికంగా ఉన్నందున అమ్మవారిని దర్శించుకోవడానికి క్యూలైన్లను ఏర్పాటు చేశారు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా మహిపాల చెరువు నుండి వచ్చే వాహనాలు దారి మళ్లించారు. ఆలయం పరిసర ప్రాంతాలలో బైక్ పార్కింగ్, కార్ పార్కింగ్ ఏర్పాటు చేశారు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పోలీసు వారు బందోబస్త్ నిర్వహించారు.

## గంజాయిగూడలో జోరుగా సాగిన హాత్ సే హాత్ జోడో యాత్ర



డుంబ్రిగుడ (అరకులోయ), ఫిబ్రవరి 12, మనం న్యూస్: గంజాయి గూడలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర జోరుగా సాగింది. అరకువేలి మండలం పెదలబుడు పంచాయతీ గంజాయిగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రెండు నెలల పాటు నిర్వహించనున్న హాథ్ సే హాథ్ జోడో కార్యక్ర మం అరుకువేలి మండల అధ్యక్షుడు బోయి మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గిరిజన విభాగ రాష్ట్ర చైర్మన్ పాచిపెంట శాంతకుమారి పాల్గొన్నారు. ఈమెకు పూల బొకెలతో గ్రామ మహిళలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు, భారత్ జోడో యాత్రకు కొనసా గింపుగా దేశంలో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమం నిర్వహించనున్న విషయం తెలిసిందేనని, ఇందులో భాగంగా అరుకు అసెంబ్లీ నియోజక వర్గంలో ఈ యాత్రను ప్రారంభించడం జరిగిందని శాంతకుమారి తెలిపారు. గంజాయిగూడలో ''గ్రామదేవత గుడికి దర్శించుకుని అమ్మ ఆశీర్వాదంతో గిరిజన ప్రజల బ్రతుకు మార్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ ధోరణి పాలనపై ఈ దండయాత్ర అని శాంత కుమారి పేర్కొన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలు, వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని సామాన్య గిరిజన ప్రజలు కొని తినలేని పరిస్థితిలో ఉన్నారని ప్రతి ఒక్క గిరిజన ప్రజలు ఈ యాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు మొస్య ప్రేమ్ కుమార్, పెదబయలు అధ్యక్షుడు కొర్ర కోమటి, డుంబ్రిగుడ మండల ఉపాధ్యక్షుడు బాక సులోచన, తడబారికి భీమా రావు, పిసిసి డెలిగేట్ మెంబర్ పాచిపెంట చిన్నస్వామి, అరకువేలి మండల అధ్యక్షుడు బోయి మోహన్ రావు, శెట్టి భగత్ రాం, కొర్రా రఘు రాం, బోయి రఘు, జంపరంగి వెంకటబాబు, కొర్ర బిమన్న, కొర్ర నాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను నాశనం చేస్తున్న పందులు



తాళ్లపూడి, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): మొక్క జొన్న పంటల్ని పందులు నాశనం చేస్తున్నాయని తాళ్ళపూడి కి చెందిన రైతులు లబోది ఇవ్వమన్నారు. పంట చెలు పదును మీద ఉన్నాయని, 9 నెలలుగా పడ్డ కష్టం పందులు పాలవుతుందన్నారు. గ్రామంలో ఉన్న పందులు పెంపకం దార్లు ఇద్దరు సోదరులు ఆ పందులు తమవి కాదని తప్పించుకుంటున్నారు. పందులను దొడ్లో కట్టుకోకుండా పొలాల మీదకు, గ్రామాల్లోకి వదిలే వేస్తారని, రైతులు ఆరోపిస్తున్నారు. 2 నెలల్లో చేతికి వస్తున్న తరుణం లో పందులు పూర్తి గా పాడు చేసేస్తున్నాయని అవేందన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల దృష్టి గతంలో అనేక సార్లు పెట్టమని, పంట బాగున్నా సమయం లో పందుల బెడద తప్పటం లేదని వేలాది రూపాయలు నష్టపోతున్నా మన్నారు.

## సీపీఐ ఎంఎల్ (లిబరేషన్) 11వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

గంగవరం, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) : పాట్నా (బీహార్) లో ఈనెల 15 నుండి 20వ తేదీ వరకు జరిగే సిపిఐ ఎంఎల్ (లిబరేషన్) 11వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్లేబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జున్ రావు, చిన్ని పిల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తూ అప్రకటితో ఎమర్జెన్సీ అమలు చేస్తున్న బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు విధానాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందన్నారుదేశంలో ఒకవైపు అల్లకల్లోలం సృష్టిస్తూ మరోవైపు ప్రజారాస్తులను, సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు (అంబానీ, అధాని)లకు ధారాదత్తం చేస్తున్నారన్నారు. 2024 ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని గద్దదించేందుకు ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు ఈ మహాసభలలో కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు.అనంతరం సిపిఐ ఎమ్మెల్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన సాంస్క ృతిక మండలి నాయకులు సోమిశెట్టి ప్రసాద్ రావు, సామ్యూల్, రాజు ,శ్రీను పాల్గొన్నారు.తొలిత డాక్టర్ నార్మన్ బేతున్ మెడికల్ అసోసియేషన్, డాక్టర్ కోట్ని ప్రజా వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని గొరగుమ్మి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కాకినాడకు చెందిన ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ వెంకటా చలపతి ఆసుపత్రి అధినేత విష్ణుమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోట్నిస్ ప్రజా వైద్యశాల అధినేత కామ్రేడ్ చిన్ని బిల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో ఇప్పటివరకు 318 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.

## కుక్కునూరులో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఏర్పాటు



కుక్కునూరు, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): ఆదివారము నాడు కుక్కునూరు మండలం లో స్థానిక శ్రీనివాసా ఫంక్షన్ హాల్ లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం( ఆర్.ఎమ్. పి వెల్ఫేర్ అసోసియేషన్ ) ఆధ్వర్యంలో సమావేశం ఏర్పరి చారు. ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూ టివ్ మెంబర్ ఎం పుల్లారావు హాజరు అయి, ఆయన సమక్షంలో కుక్కు నురు మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఆర్.ఎమ్. పి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొంగా దైవ ప్రసాదరావు ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా ఏ.వెంకటరమణ,ప్రధాన కార్యదర్శిగా షేక్ చంద్ పాషా, ట్రెజరర్ గా ముగుడ నాని,కార్యవర్గ సభ్యులుగా వడ్డాది వెంకటేశ్వర్లు,బొక్కా రాంబాబు,ఎస్ కె ఖలీల్, ఎస్ రాజు,వై వెంకట రమణ, బొల్లు.శ్రీనివాస్, ప్రసాద్,పి నాగేంద్ర, పవన్ కళ్యాణ్, ఎస్ కె దావూద్,కె శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ యొక్క సమావేశానికి మండల పరిధి లోని పలు ఆర్. ఎమ్. పి లు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు రోడ్డు నిర్మాణం



కాటేనికోన, ఫిబ్రవరి 12, మనం న్యూస్: కాట్రేనికోన పంచాయతీ పరిధిలోని ఓల్డ్ ఐనాపురం డ్రైన్‌ను అనుకొని ఉన్న స్మశాన వాటికకు రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ స్మశాన వాటికకు రోడ్డు లేకపోవడంతో దహన సంస్కారాలు నిర్వహించ డానికి పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రోడ్డు ను నిర్మాణం చేస్తున్నట్లు సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ తెలియజేశారు మిగిలిన ప్రాంతా లలోనూ, స్మశాన వాటిక లకు,రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు ఇటీవలే కాట్రేనికోన, గెద్దనాపల్లి పంచాయతీలను కలిపే విధంగా ఉన్న రోడ్డును అభివృద్ధి పరిచామని, గ్రామాలలో సిసిరోడ్లుని ర్మాణం చేస్తున్నా మని నిధుల లభ్యతను బట్టి స్థానిక ప్రాంత అవసరాలను బట్టి రోడ్ల నిర్మాణా నికి ప్రధాన్యత ఇ స్తున్నామని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి



కలిదిండి, ఫిబ్రవరి 12, మనం న్యూస్: ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు అన్నారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం కలిదిండి జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో ఆదివారం పిన్నమనేని కోటేశ్వరరావు ఎడ్యుకేషన్ మెడికల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిన్నారులకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలివిఠల్ మాట్లాడుతూ పిన్నమనేని కోటేశ్వరరావు ఎడ్యుకేషన్ మెడికల్ ట్రస్ట్ ద్వారా చిన్నారులకు వైద్యం అందించడం ఎంతో అభినందనీయమన్నారు. కోటేశ్వరరావు జిల్లా పరిషత్ చైర్మన్ గా పనిచేసిన సమయంలో కొల్లేరు గ్రామాల్లో తాగునీటి కోసం నిధులు కేటాయించి ప్రజలకు త్రాగునీరు అందించారన్నారు. మాజీ ఎంపీ మాగంటి బాబు మాట్లాడుతూ మనకు ఆరోగ్యం బాగా లేనప్పుడే వైద్యుడుని దేవుడు లాగా భావిస్తామని, కొన్ని సందర్భాలలో సరైన వైద్యం అందలేదని ఆసుపత్రులను ధ్వంసం చేయటం, వైద్యుల్ని ఇబ్బంది పెట్టడం మంచి పద్ధతి కాదని అన్నారు. ఆరోగ్యానికి గురైన మనిషిని బ్రతికించాలనే ఉద్దేశంతోనే వైద్యులు సేవలందిస్తారన్నారు. పేదవాడికి వైద్యం అందించి, ఉచితంగా మందులు పంపిణీ చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో మండలాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, పేద వర్గాల కుటుంబాలకు వైద్య సేవలు అందించాలని కంకణం కట్టుకున్న మనిషి మహానుభావుడు కోటేశ్వరరావు అని, ఆయన పేరున ట్రస్ట్ ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించటం అభినందనీయమని కొనియాడారు. జిల్లాలో రాజకీయంలో మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి కోటేశ్వరరావు అని, చైర్మన్ గా జిల్లాలో కోటేశ్వరరావు ప్రతి ఒక్కరికి తెలుసు అని,ఒక కండువా వేసుకొని జిల్లాలో ఎవరు పిలిచిన వారింటికి వెళ్లేవారని, అప్పట్లో విలువలతో కూడిన రాజకీయాలు ఉండేవి అన్నారు. ఇజ్రాయిల్ దేశంలో సామాన్యుడు నుంచి, ప్రధానమంత్రి వరకు ఒకే రకమైన వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. ముందుగా నాయకులు వైద్య శిబిరాలను ప్రారంభించారు. విజయవాడ అంకుర ఆసుపత్రి, గుడివాడ ఉమా చిల్డ్రన్స్ హాస్పిటల్స్ వైద్యులు పిన్నమనేనిరామకృష్ణ ప్రసాద్, మాధవి, వరుణ్ కుమార్, అడుసుమిల్లి రాజా 400 మంది చిన్నారులను వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ రవికుమార్ ,పోకల జోగిరాజు, తాటినాడ బాబు, బి కెయం నాని, నున్న రమాదేవి, లంకా రత్నారావు, పిన్నమనేని బాబ్జి, వీరబత్తిన సుధా, ఇమ్మానేని చంద్రశేఖర్,కూరెళ్ల ఏడుకొండలు, సానా విష్ణుమూర్తి, ట్రస్ట్ డైరెక్టరు వీరయ్య చౌదరిలు పాల్గొన్నారు.

## ఘనంగా మాస్టర్ స్ట్రోక్ 2



కాట్రేనికోన, ఫిబ్రవరి 12, మనం న్యూస్: కాట్రేనికోనకి చెందిన క్రియేటివ్ హార్ట్స్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ బాలోత్సవ భవన్ వేదికగా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 45 మంది ప్రముఖ చిత్రకారులతో మాస్టర్ స్ట్రోక్ 2 పేరిట చిత్రకళ ప్రదర్శన ఏర్పాటు చేశారు ఈ చిత్రకళ ప్రదర్శనలో ఉంచిన చిత్రాలు అన్నీ సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.. మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆరట్స్ మరియు బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆరట్స్ చేసిన చిత్రకారులే కాకుండా క్రియేటివ్ హారట్స్ ఫైన్ ఆరట్స్ కి చెందిన విద్యార్థులు గీసిన చిత్రాలు కూడా ఇందులో ప్రదర్శనగా ఉంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధు లుగా జవహర్లాల్ నెహ్రూ అర్కెటెక్చర్ అండ్ ఫైన్ ఆరట్స్ యూనివర్సిటీ రిజిష్ట్రరర్ ప్రొఫెసర్ సుందర్ కుమార్ హైదరాబాద్, ప్రముఖ చిత్రకారులు డాకోజు శివప్రసాద్ - హైదరాబాద్, శేషబ్రహ్మం - ఒంగోలు, విజువల్ ఆరట్స్ చైర్మన్ సత్య శైలజ - అమలాపురం, కప్పగంతు రామకృష్ణ - విజయ వాడ, కళా సాగర్ - విజయవాడ విచ్చేసారు.జె ఎన్ టి యు ప్రొఫెసర్ సుందర్ కుమార్ మాట్లాడుతూ పట్టణాలలోనే కాకుండా పల్లెటూరిలో సైతం చిత్రకళ అభివృద్ధికి క్రియేటీవ్ ఆరట్స్ సంస్థ చేస్తున్న కృషిని కొనియాడారు.. సీనియర్ చిత్రకారులు శివ ప్రసాద్ మాట్లాడుతూ చిత్రకళ అనేది ప్రతీ మనిషిలో ఉన్న అంతర్గత.. ఆలోచనలను కలిగిస్తాయని చిత్రకారులని ఉద్దేశి ంచి మాట్లాడుతూ అభినందనలు తెలిపారు. క్రియేటివ్ హారట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు అంజి ఆకొండి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ఎంతో మంది చిన్నారులకి , చిత్రకారులకి వివిధ చిత్రకళ పోటీలు, చిత్రకళ ప్రదర్శనలు ఏర్పాటు చేస్తూ చిత్రకళ అభివృద్ధికి ,చిత్రకారుల గుర్తింపు కోసం కృషి చేస్తున్నాను అని, చిత్రకళ నాకు ఈ చిత్రకళ అనేది ఒక సేవా మార్గం అని తెలిపారు... ఈ కార్యక్రమంలో 200 మంది చిత్రకారులు..చిత్రకళ అభిమానులు విచ్చేసి ఈ చిత్రకళా ప్రదర్శనను విజయవంతం చేసినారు. ఆంధ్రప్రదేశ్ దృశ్య కళల అకాడమీ చెర్మన్ శైలజ భరత్, కప్ప గంతు రామ కృష్ణ, కళా సాగర్ తదితరులు ఉన్నారు.

## ఆయిల్ ట్యాంకర్ ప్రమాద మృతుల కుటుంబాలకు పరామర్శ..

- ఒక్కో కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం చెల్లించాలి
- తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు దొన్నుదొర



డుంబ్రిగుడ (పెదబయలు), ఫిబ్రవరి 12, మనం న్యూస్: కాకినాడ జిల్లా సామర్లకోట మండలం పెద్దాపురం సమీపంలోని ఆర్. రాగంపేటలో ఆయిల్ ట్యాంకర్ ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర ఆదివారం ఉదయం పరామర్శించారు. పెదబయలు మండలం పర్రేడ పంచాయతీలోని లక్ష్మీపురం గ్రామానికి వెళ్లి పరామర్శించారు. బాధితులను ఓదారుస్తూ ధైర్యం చెప్పారు. టీడీపీ బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. మృతుల కుటుంబాల్లో వెచ్చంగి నర్సింగరావు, వెచ్చంగి సాగర్, వెచ్చంగి కృష్ణారావు కుటుంబాలను పరామర్శించి కొద్దిపాటి ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు పర్బుత్వం కోటి రూపాయలు పరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. వైసీపీ గిరిజనుల పట్ల ప్రతి విషయంలోనూ వివక్ష చూపుతుందన్న దానికి మరోసారి అద్దం పట్టే ఘటన ఇదని... ఆయిల్ ట్యాంకర్ ప్రమాదంలో మృతి చెందిన గిరిజనులకు రూ.50 లక్షలే ప్రకటించి ఈ ప్రభుత్వం వివక్ష చూపించిందని చెప్పారు. విశాఖపట్నంలో ఎల్జీ పాలిమర్స్ ఘటనలో మృతిచెందిన బాధిత కుటుంబాలకు కోటి రూ.పరిహారం, ఇంటికొక ఉద్యోగం ఇచ్చినటు వంటి ప్రభుత్వం ఆదివాసీలకు మాత్రం రూ.50 లక్షలు మాత్రమే ఎందుకు ప్రకటించిందని నిలదీశారు. ఎల్జి పాలిమర్స్ విషయంలో ఏవిధానాన్ని అయితే అమలు చేసిందో అదే విధానాన్ని ఆయిల్ ట్యాంకర్ ప్రమాదంలో మృతి చెందిన గిరిజన బాధిత కుటుంబాలు విషయంలోకూడా అవలంబించాలని డిమాండ్ చేశారు. ఎల్జీ పాలిమర్స్ ఘటన విషయంలో ఒక తరహా పద్ధతి, గిరిజనుల విషయంలో మరో తరహా పద్ధతి ఎందుకు అవలంబిస్తున్నారని నిలదీశారు. గిరిజనులవైతే ప్రాణాలు కాదా? అని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ప్రభుత్వంలో ఉన్న గిరిజన ప్రజా ప్రతినిధులు ఎందుకు నిలదీయ లేదని జగన్మోహన్ రెడ్డి వద్ద ఎందుకు ఈ విష యాన్ని దృష్టి సారించలేదని ఆయనప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎల్జి పాలి మర్స్ ఘటన విషయంలోనూ ఏ విధమైన విధానాన్ని అమలు చేశారో ఆయిల్ ట్యాంకర్ ప్రమాద ఘటన బాధితుల విషయంలో కూడా అదే మాదిరి పద్ధతిని అవలంబించాలని డిమాండ్ చేశారు.

బాధితులు కష్టాలు... వాళ్ళు ఎదుర్కొంటున్న బాధలు చూస్తే హృదయం ద్రవించి పోతుందని సివేరి దొన్నుదొర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో కుటుంబంలో ఉన్నవారందరికీ పనులు కల్పించి ఉంటే ఇలా వలస వెళ్లి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉండేది కాదని చెప్పారు. అందులోనూ పనులు కల్పించిన ఒకటి రెండు వారాలు కూడా సరిగా డబ్బులు ఇవ్వలేని పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొ న్నారు. ప్రభుత్వం చాలా విషయాల్లో గిరిజనులపై వివక్ష చూపడంతో ఆదివాసీలంతా అధ్వాన పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. మాజీ ఎంపీపీ వెచ్చంగి కొండయ్య, లక్ష్మీపేట సర్పాంచ్‌లు కే.అశోక్ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో హైకోర్ట్ జడ్జి



అంతర్వేది, ఫిబ్రవరి 12, మనం న్యూస్: సఖినేటిపల్లి మండలం, అంతర్వేది గ్రామంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు జడ్జ్ బి. శ్యామ్ సుందర్ కుటుంబ సమేతంగాఆదివారం దర్శించుకున్నారు. వీరికి అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి , వేదాశీర్వచనం మరియు స్వామివారి చిత్రపటం ప్రసాదములు అందించినారు. ఆలయఅసిస్టెంట్ కమిషనర్‌సత్యనారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఆంజనేయులు



గోరంట్ల, ఫిబ్రవరి 12, మనం న్యూస్: ఆమ్ ఆద్మీ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడలు గా ప్రముఖ న్యాయవాది ఎస్ ఆర్ ఆంజనేయులును ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆమ్ ఆద్మీ పార్టీరాయలసీమ ఇంచార్జి బివి సుబ్బరెడ్డి ప్రకటించారు.ఆదివారం నాడు పుట్టపర్తిలోని శ్రీ సాయి ప్రశాంత్ కళ్యాణ మండలంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కార్యకర్తలు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈ సమావేశం నూతన జిల్లా అధ్యక్షుడు గా చిలమత్తూరు మండలం పలగలపల్లి పంచాయతీ బండపల్లి గ్రామానికిచెందిన న్యాయవాది ఎస్ ఆర్ ఆంజనేయులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి మంజుల శ్రీనివాసులు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రాయలసీమ ఇంచార్జి బివి సుబ్బరెడ్డి మాట్లాడుతూ..... రాబోయే 2024 ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఆంధ్రప్రదేశ్ లో బలోపేతం చేయడంతో పాటు రాబోయే ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున ఎన్నికల్లో పోటీ సంసిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీ సత్యసాయి జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడుగా ఎంపిక చేసిన ఎస్ ఆర్ ఆంజనేయులు తమ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఆయన సూచించారు.అలాగే గతంలో ఎస్ ఆర్ ఆంజనేయులు గడచిన ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసి ప్రధాన పార్టీల అభ్యర్థులకు దిట్టిగా ఎన్నికల్లో ప్రచారం చేసి వేల సంఖ్యలో ఓట్లు సాధించుకున్న ఘనత ఎస్ ఆర్ ఆంజనేయులుకు ఉందని, గతంలో కూడా అవినీతి నిర్మూలన కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు చేశారని,ఆయన సేవలను గుర్తించి ఆమ్ ఆద్మీ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడుగా అవకాశం కల్పిస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షుడి ఎస్ ఆర్ ఆంజనేయులు మాట్లాడుతూ.... తనపై ఎంతో నమ్మకంతో ఆమ్ ఆద్మీ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎంపిక చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ రాయలసీమ ఇంచార్జి బివి సుబ్బరెడ్డి మరియు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎస్ ఆర్ ఆంజనేయులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, మహేష్, దండు నాగరాజు, బాల, సోము శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత జాతీయ కాంగ్రెస్ ముసాయిదా కమిటీ సభ్యుడుగా మాజీ మంత్రి రఘువీరా ఎంపిక పట్ల హర్షం

**- మాజీ ఎమ్మెల్యే సుధాకర్**



మడకశిర, ఫిబ్రవరి 12, మనం న్యూస్: భారతజాతీయ కాంగ్రెస్ పార్టీ ముసాయిదా కమిటీ సభ్యులుగా మాజీ మంత్రి డాక్టర్ రఘువీరారెడ్డిని ఎంపిక చేయడం హర్షించదగ్గ విషయమని మాజీ ఎమ్మెల్యే,శ్రీ సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కరికెర సుధాకర్ తమ హర్షం వ్యక్తం చేసారు.ఆదివారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రఘువీరారెడ్డి సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం భారత జాతీయ కాంగ్రెస్ 85వ జాతీయ ప్లినరీ సమావేశానికి ముందు ఏఐసిసి ఏర్పాటు చేసిన జాతీయ ముసాయిదా కమిటీలో చోటుఇవ్వడం మంచి శుభపరిణామమన్నారు.ఏది ఏమైనా చాల రోజులు విరామం తర్వాత రఘువీరారెడ్డి తిరిగి తన సొంతగూటిలో తనదైన శైలిలో పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారని ఆయన తన ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి



మడకశిర, ఫిబ్రవరి 12, మనం న్యూస్: కర్నాటకకు చెందిన శిర ఓ కల్యాణమండపంలో జరిగిన మండల కేంద్రమైన గుడిబండకు చెందిన ఎచ్.పి.గ్యాస్ కరుణకర్ సోదరుడు నాగరాజు వివాహవేడుకలకు మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి హాజరై నూతన వధువరులను ఏడర్వదించారు.ఆయనతో పాటు వైసిపి రాష్ట్ర కార్యదర్శులు వైసి గోవర్ధన్ రెడ్డి,జిబి శివకుమార్,గుడిబండ,అమరాపురం సర్పంచులు జిబి కరుణాకర్ గౌడ్,ఎం.వాగేష్ తదితరులు హాజరై కొత్త జంటను దీవించారు.తమ ఆహ్వానా మన్నించి వివాహ వేడుకలకు హాజరైన అథితులకు శాలువా కప్పి పూలవూలలువేసి ఘనంగా సన్మానించారు.విరివెంట వైసిపి నాయకులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యకు పరిష్కారం చూపిన సర్పంచ్ మంజునాథ్



హిందూపురం రూరల్, ఫిబ్రవరి 12, మనం న్యూస్: హిందూపురం మండలంపూలకుంట గ్రామ పంచాయతీ పరిధి లో గల ఇందిరమ్మ కాలనీ 2008 సంవత్సరంలో ఏర్పాటు చేశారు.అయితే ఆ కాలనీ వాసులకు ఆ రోజు నుంచి నీటి సమస్య అలానే ఉండిపోయింది ..నీరు కోసం కలల్ని కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యను తెలుసు కున్న సర్పంచ్ మంజునాథ్ సమస్యని అధికారులు దృష్టికి తీసుకువెళ్ళి ఇచ్చిన మాట ప్రకారం రెండు రోజుల్లోనే దగ్గర నీటి పరిష్కారం చూపారు .సర్పంచ్ మంజునాథ్ కు కాలనీ వాసులకు కొత్తగా మరువపల్లి నుంచి ఇందిరమ్మ కాలనీ వరకు నూతంగా 1కిలోమీటర్ శాశ్వత మంచి నీటి పైప్ లైన్ సమస్య పరిష్కారం చూపారు ఈ సందర్భంగా కాలనీ ప్రజలు సర్పంచ్ మంజునాథకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు వార్డ్ నెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ అధికారం చేపడితే కార్మికులందరికీ సొంత ఇల్లు



బళ్లారి, ఫిబ్రవరి 12, మనం ప్రతినిధి: రాష్ట్ర ప్రజలు రాబోయే విధానసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి ఓటు వేసి గెలిపిస్తే, పేద కుటుంబాల కార్మికులకు సొంత ఇల్లు ఏర్పాటు చేస్తామని, మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముండ్లూర్ దివాకర్‌బాబు స్పష్టం చేశారు. ఆదివారం ఇండస్ట్రియల్ ఏరియాలో నిర్వహించిన కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉన్నప్పుడే పేద బలహీన వర్గాల కోసం పలు సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేశామన్నారు. బిజెపి అధికారం చేపట్టిన తర్వాత పేదల కోసం సొంత ఇల్లు అనే పథకాన్ని మరిచిపోయారన్నారు. బళ్లారి సిటీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ కుదరఖాస్తు చేసుకున్నామని, పార్టీ తనకు టికెట్ ఇచ్చి ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేస్తే తనకు ఓటు వేసి గెలిపిస్తే, కేవలం వేయి రూపాయలు మాత్రం డిపార్ట్ చేయించుకుని ప్రతి కార్మికుడికి సొంత వివేచన హక్కు పత్రాలను పంపిణీ చేస్తానన్నారు. గతంలో తాను మంత్రిగా పనిచేసిన కాలంలో కార్మికుల కోసం ప్రభుత్వ ఉచిత ఇళ్లను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మా కోసం మీరు మీ కోసం మేము అన్నాయి కార్యక్రమంలో, కార్మికులందరూ చేరి మాజీ మంత్రి కాంగ్రెస్ నేత, ముండ్లూర్ దివాకర్ బాబును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కె పి సి సి ప్రధాన కార్యదర్శి, ముండ్లూరు హనుమకి షోర్, కార్మిక సంఘాల నాయకులు తిమ్మప్ప, కృష్ణప్ప, ఆంధ్రాళు తిమ్మప్ప, లతోపాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## ఇదేమి ఖర్మ కార్యక్రమంలో మాజీ మండల రైతు సంఘం అధ్యక్షుడు అంకె ఓబులేసు



బ్రహ్మసముద్రం, ఫిబ్రవరి 12, మనం న్యూస్: బ్రహ్మసముద్రం మండల పరిధిలోని పాల వెంకటాపురం పంచాయతీ ఎర్రగొండపురం గ్రామంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మాదినేని ఉమామహేశ్వర్ నాయుడు పిలుపుమేరకు మండల టిడిపి కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు ఆదేశాల మేరకు ఎర్రగుండాపురం గ్రామంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాన్ని తెలుసుకొని తెలుగుదేశం పార్టీ ఇచ్చిన అభిప్రాయం పత్రంలో వివరములు సేకరించి పార్టీకి నిర్దేశించిన ఫోన్ నెంబర్ 92 61 29 26 12 కి మిస్సేడ్ కాల్ ఇవ్వాలని రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతు సంఘం అధ్యక్షుడు అంటే ఓబులేసు తెలుగుదేశం తెలుగుదేశం యువ నాయకులు శివ యాదవ్ టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు జీ తిప్పే స్వామి ఐటీడీపీ మండల అధ్యక్షుడు ఎం లోకేష్ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గుండిగానపల్లి శివాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ట



బ్రహ్మసముద్రం, ఫిబ్రవరి 12, మనం న్యూస్: బ్రహ్మసముద్రం మండల పరిధిలోని గుండిగానిపల్లి గ్రామం నందు అతి పురాతనమైనటువంటి ఈశ్వరుని దేవాలయం నందు గ్రామస్తుల సహకారంతో ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈశ్వరుని సందర్శించి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## శివాజీ మహారాజ్.. శోభాయాత్రను దిగ్విజయం చేద్దాం

హిందూపురం, ఫిబ్రవరి 12, మనం న్యూస్: హిందూపురం రాజధాని ఫంక్షన్ హాల్ నందు శివాజీ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఈ నెల 26వ తేదీ జరగబోవు శివాజీ మహారాజ్ శోభాయాత్ర మరియు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ భూమి పూజ కార్యక్రమానికి శోభాయాత్రకి ముఖ్య అతిథిగా స్వామి పరిపూర్ణానంద వస్తున్నట్లు శివాజీ సేవా ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు ..ఈ యాత్రను ఘనంగా నిర్వహించాలని ఈ



విషయంపైముఖ్యమైన వారితో సన్నాహక సమావేశం నిర్వహించరు .సమావేశానికి పెద్ద సంఖ్యలో యువత మరియు మేధావులు పెద్దలు ఎంతోమంది పాల్గొని కార్యక్రమం ఎలా నిర్వహించాలో వారి సలహాలు సూచనలను ద్వారా తెలియజేశారు. ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ శివాజీ చత్రపతి కావడానికి తల్లి జిజియామాత ముఖ్య కారణమని పరాయి పాలననుంచి భారతదేశానికి విముక్తి కలిగించి శత్రువులను ధైర్య సాహసంతో పాటు తన బుద్ధి కుశల తతో కూడా జయించాడని శివాజీ మహారాజుని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలని సమాజం పై బాధ్యతకలిగి ఉండాలని తెలియజేస్తూ 26వ తేదీ న ఉదయం 10 గంటలకుసుగురూదగ్గర ప్రారంభమైతెలుగు తల్లి విగ్రహం వరకు జరిగే శోభాయాత్రను హిందూపురం ప్రజలు మహిళలుయువకులు పెద్ద ఎత్తున పాల్గొని శోభాయాత్రని విజయవంతం చేయాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో శివాజీ సేవా ట్రస్ట్ సభ్యులు హిందూపురం ప్రజలు పాల్గొన్నారు

## ఎంగేజ్‌మెంట్‌కి హాజరైన యువ సేన గాదిలింగేశ్వర బాబు, అలియాస్ చిన్న బాబు

గుంతకల్లు, ఫిబ్రవరి 12, మనం న్యూస్: పట్టణం పాత గుంతకల్లు శివాలయం లో ఎన్ వెంకటాంపల్లి నరేష్ సోదరి ఎంగేజ్మెంట్ ఫంక్షన్ కు హాజరు వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే ఎన్ గాదిలింగప్ప గాదిలింగప్ప గారి కుమారుడు గాదిలింగేశ్వర బాబు హాజరయ్యారు.

## ఆరోగ్య శిబిరాలతో ప్రజలు లబ్ధి పొందాలి



బళ్లారి, ఫిబ్రవరి 12, మనం ప్రతినిధి: ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన కోసం, ప్రభుత్వంతో పాటు ఎన్నోవ్య య ప్రయాసలతో, నిర్వహించే ఆరోగ్య శిబిరాలతో సమాజంలోని ప్రజలు లబ్ధి పొందాలని, వేములపల్లి శ్రీ కృష్ణమ్మ బాపయ్య మెమోరియల్, కల్చరల్ ట్రస్ట్ అధ్యక్షుడు, వేములపల్లి గాంధీ అన్నారు. ఆదివారం తాలూకా పరిధిలోని కొలగల్లు గ్రామంలో, వేములపల్లి శ్రీ కృష్ణమ్మ బాపయ్య మెమోరియల్, ఎడ్యుకేషనల్, కల్చరల్ ట్రస్ట్( రి), మరియు బెంగళూరు నగరానికి చెందిన సప్తగిరి హాస్పిటల్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. సంఘ సంస్థలు నిర్వహించే ఆరోగ్య శిబిరాలు పేదల పాలిటి కల్ప వృక్షాలని, నేటి కాల పరిస్థితుల్లో ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకోవాలంటే చాలా ఖర్చవుతుంది అన్నారు. సేవా మనోభావంతో సంఘ సంస్థ నిర్వహించే, ఆరోగ్య శిబిరాలను లబ్ధి పొందాలి అన్నారు. ఈ సందర్భంగా వైద్య బృందం క్యాన్సర్, నరరోగ సమస్యలు, మూత్రపిండాల ఇబ్బందులు, హృదయ రోగ సంబంధ వ్యాధులు, లతోపాటుసాధారణ వైద్య పరీక్షలను నిర్వహించి సలహా సూచనలను అందించారు. కార్యక్రమాల్లో శ్రీ నంద స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు ఆరోగ్య శిబిరం నిర్వహణకు సహకరించగా కార్యక్రమాలలో, వైద్యులు డాక్టర్ బి. రామన్ కుమార్, వెంకట్ రెడ్డి తోపాటుపలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక వివాహాలు



గుంతకల్లు, ఫిబ్రవరి 12, మనం న్యూస్: గుంతకల్లు మండలం ఎన్ వెంకటంపల్లి సమీపంలో కొండపై శ్రీ కదిరి లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమం అనంతరం అక్కడ పెరవలి పారా చిట్టన్న నిర్వహించినటువంటి సామూహిక వివాహాలను ఘనంగా నిర్వహించారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ వై.నైరుతి రెడ్డి చేతుల మీదుగా పెళ్లి కూతుర్లు పెళ్లి కుమారులకు బట్టలు పంపిణీ చేశారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నైరుతి రెడ్డి, ఉష రాణి, సచివాలయ కన్వీనర్లు ఎన్ గోవింద నాయక్, ఎం డి ఖలీల్, గుంతకల్లు నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ జయరామిరెడ్డి, షావుద్దీన్ , వీరందరికీ ఆలయ అర్చకులు, స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ నరసింహులు, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ్ నాయక్, నారాయణ నాయక్, దిశాంత్ ఘనంగా స్వాగతం పలికారు.

## యువత క్రీడల్లో రాణించాలి



గుత్తి. ఫిబ్రవరి 12, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు గారి శతజయంతోత్సవాల్లో భాగంగా గుంతకల్ నియోజకవర్గం స్థాయిలో ఎన్టీఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి వెంకట శివుడు యాదవ్ గారు ,అనంతరం వెంకట శివుడు యాదవ్ గారు మాట్లాడుతూ యువత ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలని ఈ క్రికెట్ టోర్నమెంట్ దాదాపు 46 టీంలో ఆడుతాయని గెలిచిన విజేతకు 20వేల 116 రూపాయలు మరియు రన్నర్ కు 10 వేల 116 రూపాయలు ఇస్తామని తెలియచేసారు, అనంతరం టాస్ వేగరేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని టోర్నమెంట్ను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెంకట శివుడు యాదవ్ గారు , డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి జావిద్, మాజీ టౌన్ కన్వీనర్ నరేంద్ర చౌదరి,మాజీ సర్పంచ్ సుంకన్న, మాజీ కాల్వ ప్రెసిడెంట్ వెంకట శివుడు, ఆనందు, రంగారెడ్డి, లక్ష్మీనారాయణ, బండగేరి అశోక్, ధనుంజయ, మహేష్ రెడ్డి, చెట్నేపల్లి అంజి,కోట పవన్ ,రామ్మోహన్, రామాంజనేయులు ,రాయల్ రామాంజనేయులు, విజయ్ రాజ్, గద్దల రామాంజనేయులు, మహేష్, వెంకటేష్ ,సీనియర్ టిడిపి నాయకులు కార్యకర్తలు,క్రీడాకారులు, పాలుగొన్నారు.

# సూర్యప్రభ వాహనంపై శ్రీకపిలేశ్వరస్వామి వారి కటాక్షం



తిరుపతి (టీటీడీ), ఫిబ్రవరి 12, మనం న్యూస్: తిరుపతి శ్రీకపిలేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజైన ఆదివారం ఉదయంశ్రీకపిలేశ్వర స్వామివారు సూర్యప్రభ వాహనంపై కటాక్షించారు. భజనమండళ్ల కోలా టాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. చీకటిని ఛేదించి లోకానికి వెలుగు ప్రసాదించేవాడు సూర్యుడు. సూర్యునిప్రభ లోకబంధువైన కోటిసూర్యప్రభామూర్తి శివదేవునికి వాహనమైంది. మయామోహాంధకారాన్ని తొలగించే సోమస్కందమూర్తి, భక్తులకు సంసారతాపాన్ని తొలగిస్తున్నారు. అనంతరం ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు స్నపన తిరుమంజనం ఘనంగా జరిగింది.శ్రీసోమస్కందమూర్తి,శ్రీకామాక్షి దేవి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓదేవేంద్ర బాబు, ఏఈఓపార్థ సారథి, సూపరింటెండెంట్భూపతి, టెంపుల్ ఇన్స్ పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.







## మన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకుందాం

### - ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి



తిరుపతి, ఫిబ్రవరి 12, మనం న్యూస్ : సీఎం జగనన్న బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులు (ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ) చంద్రశేఖర్ రెడ్డి , (పట్టభద్రుల ఎమ్మెల్సీ)శ్యాం ప్రసాద్ రెడ్డి లను గెలిపించు కోవాలని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి పిలుపునిచ్చారు ... ఆదివారం తిమ్మినాయుడుపాలెంలోని భూపాల్ హౌసింగ్ కాలనీ , ఎస్సీ కాలనీలలో ఆయన గడపగడపకు పర్యటించారు.. మంచి వ్యక్తులను ఎమ్మెల్సీలుగా మన జగనన్న ఎంపిక చేయడం ఆనందదాయకమన్నారు.. దాదాపు 40 వేల ఓట్లు కలిగిన తిరుపతిలోని ఓటర్లు ఈ అభ్యర్థుల కు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు... కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ శిరీష ,వైకాపా నేతలు పాలగిరి ప్రతాపరెడ్డి , దొడ్డా రెడ్డి సిద్ధారెడ్డి , దొరై రాజ్ , బెల్లం రమేష్ , మునిరాజా , ఆ డివిజన్ కార్పొరేటర్ ఆదం రాధాకృష్ణారెడ్డి , అనిల్ కుమార్ , వేమురి జ్యోతి ప్రకాష్ , తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ఛైర్మన్ (రామారావు) కేతన్ జయచంద్రారెడ్డి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



మోతుగూడెం, ఫిబ్రవరి 12, మనం న్యూస్: అల్లూరి జిల్లా చింతూరు మండలం మోతుగూడెం పంచాయతీ పరిధిలో ఏపీఎస్ఇబి ప్రాజెక్ట్ హైస్కూల్లో గత 20 సంవత్సరాల క్రితం 2002- 2003 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ముప్పై అయిదు మంది మోతుగూడెం కలుసుకున్నారు, చదువుకునే రోజులలో వారి తిరిగిన ప్రాంతాలైన పొల్లూరు జలపాతం, ఫోర్ బై రిజర్వాయర్ తదితర ప్రాంతాలలో ఆహ్లాదంగా గడిపారు, వివిధ వృత్తులలో వివిధ ప్రాంతాలలో స్థిరపడిన అందరూ ఒకచోట కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు, వారు చదివిన పాఠశాలకు వెళ్ళి అక్కడ వారు చేసిన అల్లర్లను గుర్తుచేసుకొని అందరు కలసినందుకు గుర్తుగా జ్ఞాపికలను అందజేసారు, స్థానికంగా ఉన్న గణేష్, గోవిందరాజు, రాజ తదితరులు అందరికి భోజన, వసతి సదుపాయాలను సమకూర్చారు,

# అగ్నిమాపక కేంద్రం కలేనా..?

**- అగ్నిప్రమాదం జరిగితే**

**కుప్పం, పలమనేరు నుంచి రావాల్సిందే**

**- వి.కోటకు చేరే సరికే కనీస**

**గంట సమయంలోపే జరిగిపోతున్న నష్టం**




వి.కోట, ఫిబ్రవరి 12, మనం న్యూస్: వి.కోట మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం! వి కోట మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కలగానే మిగిలిపోతుంఉంది. వి కోట పరిసర ప్రాంతాల్లో దాదాపు 50 పైనే పాఠశాలు, హాస్టల్స్,ఇంటర్ మరియు డిగ్రీ కళాశాలు, గ్యాస్ గోడౌన్స్, ప్రభుత్వ మరియు ప్రైవేటు హాస్పిటల్స్, పెట్రోల్ మరియు డిజల్ హోటల్లు, ఫంక్షన్ హాల్లు, ఏటీఎం సెంటర్లు, బ్యాంకులు, దుకాణాలు ,మార్కెట్ యార్డ్, ఫైనాన్స్ కంపెనీలు, చిన్న చిన్న పరిశ్రమలు దేవాలయాలు మసీదులు చర్చిలు.... లక్షల కొలది వ్యాపార లావాదేవీలు జరిగే పాంతంగా వి కోట అభివృద్ధి చెందు తుంది ఇలాంటి అభివృద్ధి చెందుతున్న మండలంలో అత్యంత అవసరమైన అగ్నిమాపక కేంద్రం లేకపోవడం అధికారుల, పాలకుల, నిర్లక్ష్యానికి నిదర్శనం అని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఆంధ్ర కర్ణాటక తమిళనాడు సరిహద్దుల్లో తరచూ వాహనాలు అగ్ని ఆహుతికి బలైపోతున్నాయి వి కోట మండల కేంద్రంలో అగ్ని ప్రమాదాలు జరిగి లక్షల విలువైన ఆస్తులు బుగ్గిపాలవుతున్నాయి. అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులకు అధికారులకు కోరుతున్న వారు పట్టించుకోవడంలేదు. వి కోట మండలంలో ఎక్కడైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే ఇటు కుప్పం 35 కి.మీ అటు పలమనేరు 45 కి.మీ దూరం నుంచి అగ్నిమాపక కేంద్రం రావాల్సిన పరిస్థితి నెలకొంది.అగ్నిమాపక వాహనం వి కోట కు చేరేవరకు ఒక గంట సమయం పడుతుంది. ఆప్పటికి జరగవలసిన నష్టం జరుగుతోంది.మండలంలోని వివిధ గ్రామాల్లో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదాలు ప్రజలకు ఆందోళన గురి చేస్తున్నాయి.వి కోట మండల పరిధిలో ప్రమాదవశాస్తూ వాహనాలు, దుకాణాలు. పూరే గుడిసెలు, వరి కుప్పలు వాగులు అగ్ని ప్రమాదాల బారిన పడి దగ్ధమవుతున్నాయి ప్రమాదాన్ని గుర్తించి మంటలు అదుపులోకి తెచ్చేసరికి మంటలు పూర్తిగా వ్యాపించి లక్షల విలువైన ఆస్తి నష్టం జరుగుతూఉంది. వి కోట మండలంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తే పరిసర ప్రాంతాలైన రామకుప్పం, శాంతిపురం, బైరెడ్డిపల్లి, మండలాలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.ఇంకైనా పాలకులు, అధికారులు స్పందించి వి కోట లో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.'

## రాత్రి బస స్థలాలను పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు



తిరుపతి, ఫిబ్రవరి 12, మనం న్యూస్ : యువగళం పాదయాత్ర లో రాత్రిబస చేసేందుకు స్థలాలను పరిశీలిస్తున్న తిరుపతి ఇన్చార్జి మున్నూరు సుగుణమ్మతో తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ పరిశీలించారు. టిడిపి జాతీయ కార్యదర్శి యువనేత నారా లోకేష్ తిరుపతి నియోజకవర్గ పరిసర ప్రాంతాలలో చేయనున్న యువ గళం పాదయాత్ర లలో రాత్రి బస స్థలాలను స్థానిక టిడిపి నాయకులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి మన్నూరు సుగుణమ్మ , తిరుపతి నియోజకవర్గ పరిశీలకులు సురేంద్ర కుమార్ , ఆర్ఎస్ టీం సభ్యులు, డాక్టర్ సంజయ్ ,రాష్ట్ర నాయకులు సురా సుధాకర్ రెడ్డి , తిరుపతి పట్టణ అధ్యక్షులు వట్టికుంట చిన్న బాబు , దంపూరి భాస్కర్ , మహేష్ యాదవ్, వెంకట్ రత్నం, మునిశేఖర్ రాయల్ .చింతమాకుల జగ్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కొండపల్లి వాసి దుర్మరణం



కుక్కునూరు, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం ఊట్లపల్లి గ్రామం సమీ పంలో జరిగిన రహదారి ప్రమాదం లో కుక్కునూరు మండలం కొం డపల్లి గ్రామానికి చెందిన పేరాల ప్రసాద్ (30) అనే వ్యక్తి మృతి చెందాడు. కొండపల్లి గ్రామం నుంచి తెలంగాణ లోని అశ్వారావుపేటకి పత్తి అమ్మకానికి లోడుతో ట్రాక్టర్ వెళుతోంది. అదే సమయంలో ట్రాక్టర్ ని వెనుకనుంచి వస్తున్న కంటైనర్ లారీ ఢీకొనడం తో ట్రాక్టర్ పై ఉన్న ప్రసాద్ క్రింద పడిపోయాడు. దీంతో కంటైనర్ చక్రాలు ప్రసాద్ పైనుంచి వెళ్లడం తో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పంచనామ నిమిత్తం అశ్వరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**తల్లడిల్లుతున్న నిరుపేద కుటుంబం**

మృతుడు ప్రసాద్ది నిరుపేద కుటుంభం. తల్లి తండ్రులు అనారోగ్యంతో బాధపడుతున్నారు. ప్రసాద్ చిన్న కుమార్తెకు 21 రోజుల బారసాల వేడుక త్వరలో చేయాల్సివుంది. పనికి వెళ్లగా వచ్చిన డబ్బులతో వేడుక చేద్దామని భార్య కి చెప్పాడు.అంతలోనే జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం తో ఆ కుటుంభం అంతా తల్లడిల్లుతోంది.

# పేకాట శిబిరంపై జగ్గంపేట పోలీసులు దాడి

**రూ.లక్ష 30 వేల నగదు స్వాధీనం, ఐదుగురు అరెస్ట్**

జగ్గంపేట, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): కాకినాడ జిల్లా జగ్గంపేట గోకవరం రోడ్డు శివారు పోలవరం కాలువ సమీపంలో పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు ఆదివారం జగ్గంపేట ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ తమ సిబ్బందితో పేకాట శిబిరంపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐదుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి ఒక లక్ష 30 వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై విద్యాసాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ విద్యాసాగర్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా ఎస్పీగా రవీంద్రనాథ్ బాబు ఐపీఎస్ గారు బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి జిల్లాలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా అడ్డుకట్ట వేయడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా పేకాట,గుండాట వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు, అడిషనల్ ఎస్పీ పి శ్రీనివాస్, పెద్దాపురం ఇన్చార్జి డిఎస్పి సుంకర మురళీమోహన్, జగ్గంపేట సిఐ బి సూర్య అప్పారావు పర్యవేక్షణలో పేకాట శిబిరాలపై విస్తృత దాడులు నిర్వహించడం జరుగుతుందన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్ఐ విద్యాసాగర్ హెచ్చరించారు.



## అమ్మవారి ఆలయ పురం నిర్మాణానికి విరాళాల వితరణ

### - రాయల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ చేగు ప్రశాంత్ గుప్తా



చంద్రగిరి, ఫిబ్రవరి 12, మనం న్యూస్: సత్య ప్రమాణాలకు కొలువైన చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలాస్థాన ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి చంద్రగిరిలోని స్థానిక పాతపేటకు చెందిన చేగు గ్రూప్, రాయల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్స్ అధినేత చేగు ప్రశాంత్ గుప్తా వితరణ చేశారు. ఆదివారం చేగు లక్ష్మీనారాయణ గుప్తా ఆధ్వర్యంలో చేగు టీమ్ గ్రూపు సభ్యులు సమక్షంలో రూ1,01,116/లు చెక్కును పాలకమండలి ఛైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, పాలకమండలి సభ్యులకు అందజేశారు. విరాళాల దాతలకు అమ్మ వారి దర్శనం ఏర్పాట్లు చేశారు అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా టీమ్ గ్రూపు సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి సేవలో ఆలయ నిర్మాణానికి తమ వంతు విరాళాలు సేకరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చేగు టీమ్ గ్రూప్ సభ్యులు యు గురుమూర్తి రెడ్డి, ఎ ఆదినారాయణ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సురేష్ రెడ్డి, సిరిపి రెడ్డి, సురేష్ రెడ్డి, పచ్చర్ల పురుషోత్తం, దినేష్ రెడ్డి, విష్ణు ఇపాల్గొన్నారు.

## వైయస్సార్సీపీ మద్దతు ఇచ్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ సీతం రాజు సుధాకర్ని గెలిపించండి

### - అరకు ఎంపీ గొడ్డేటి మాధవి



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): వైయస్సార్ సిపి మద్దతు తెలిపిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ని గెలిపించాలని అరకు ఎంపీ గొడ్డేటి మాధవి పిలుపునిచ్చారు. ఈ మేరకు నర్సీపట్నంలోని రుతుల కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో కొయ్యూరు, చింతపల్లి,జి.కే వీధి మండలాలకు చెందిన పట్టభద్రులు,ఉద్యోగస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మద్దతు తెలిపిన అభ్యర్థిని గెలిపించుకోవడం మన బాధ్యతని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ , ప్రభుత్వ ఉద్యోగస్తులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పటంతో ప్రమాదానికి గురైన వాహనదారుడికి తీవ్ర గాయాలు

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): అదుపుతప్పి ప్రమాదానికి గురైన బైకిస్టు ఒకరికి తీవ్ర గాయాలు అవ్వటంతో అంబులెన్స్ సహాయంతో ఆసుపత్రికి తరలించా రు.వివరాల్లోకి వెళితే అడపరాయిగొంది గ్రామానికి చెందిన వంతల శ్రీను (28) చిల్లిగూడ మీదుగా జీకేవీధి వస్తుండగా బైక్ అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో అతనికితీవ్ర గాయాలయ్యాయి.తీవ్ర గాయాలతో పడి ఉన్న అతనిని గమనించిన స్థానికులు అక్కడకు దగ్గరగా ఉంటున్న పాత్రికేయుడు విజయ్ ను సంప్రదించగా ,ఆంబులెన్స్ సహాయంతో అతనిని ఆసుపత్రికి తరలించడం జరిగింది.

# ఆరోగ్య క్రమశిక్షణతో మెరుగైన సమాజం

**- డాక్టర్ శ్రీభూషణ్ రాజు**

**- జీవనశైలి మార్చుకోకపోతే క్యాన్సర్ ప్రమాదం**

**- డాక్టర్ల హెచ్చరిక**

**- రెండో రోజుకు చేరిన టీటీడీ ఉద్యోగుల అవగాహన సదస్సు**





తిరుపతి (టీటీడీ), ఫ్రిబ్రవరి 12, మనం న్యూస్: జీవితంలో ఆరోగ్య క్రమశిక్షణ అంతర్భాగం కావాలని, తద్వారా ఆరోగ్యకరమైన మెరుగైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని హైదరాబాదుకు చెందిన నిమ్స్ చీఫ్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ శ్రీభూషణ్ రాజు తెలిపారు. జీవనశైలిని మార్చుకోకపోతే రాబోయే కొన్నేళ్లలో దేశం క్యాన్సర్ ముప్పును ఎదుర్కోక తప్పదని ఇతర వైద్యులు హెచ్చరించారు. తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో టిటిడి ఉద్యోగులకు జీవనశైలి రుగ్మతలు, వ్యాధులు అనే అంశంపై జరుగుతున్న అవగాహన సదస్సు ఆదివారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీభూషణ్ రాజు మాట్లాడుతూ డయాబెటిస్ వ్యాధిని నిశ్శబ్ద సునామీగా అభివర్ణించారు. 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ డయాబెటిస్ పరీక్షలు చేయించుకోవాలని, త్వరగా గుర్తిస్తే ఎక్కువ నష్టం కలగకుండా చూసుకోవచ్చని చెప్పారు. డయాబెటిస్ ఉన్నవారికి కిడ్నీ, నరాలు, గుండె, నేత్ర వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. శరీరంలో కిడ్నీలు సమర్థవంతమైన పాత్రను పోషిస్తాయని, మలినాలను తొలగించి శరీరానికి సమతాస్థితిని కలిగిస్తాయని చెప్పారు. రోజుకు ఐదుసార్లు తక్కువగా తినాలని, సాయంత్రం 6 గంటలకల్లా రాత్రి భోజనం ముగించాలని సూచించారు. ఎస్వీ ఆయుర్వేద ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రేణు దీక్షిత్ మాట్లాడుతూ ఆయుర్వేద వైద్య విధానాల ద్వారా జీవనశైలి రుగ్మతలు, వ్యాధులను చక్కగా ఎదుర్కోవచ్చన్నారు. స్థూలకాయం, డయాబెటిస్, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులకు అందుబాటులో ఉన్న ఇంటిచిట్కాలు, ఆయుర్వేద ఔషధాలను వివరించారు. అల్లోపతి చికిత్స పొందుతున్నప్పుడు, ఆయుర్వేద వైద్యాన్ని కూడా పొందవచ్చని, ఇంటిగ్రేటెడ్ మెడిసిన్ ప్రాముఖ్యతను తెలియజేశారు. నల్లేరు, కలబంద, ఉసిరి, అర్క, జిల్లేడు తదితర సులభంగా లభించే మొక్కల ప్రాముఖ్యతను ఆమె వివరించారు. ఆరోగ్యవంతమైన జీవనం కోసం ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆమోదించిన 314 ఉత్పత్తులను టిటిడి ఆయుర్వేద ఫార్మసీ త్వరలో అందుబాటులోకి తీసుకురానుందని చెప్పారు. డాక్టర్ సుబాషిణి మాట్లాడుతూ కార్డియాక్ అరెస్ట్ అయి స్పృహ కోల్పోయిన వారికి ప్రథమ చికిత్సగా చేయాల్సిన సిపిఆర్(కార్డియో పల్మనరీ రెసిసిటేషన్) ప్రక్రియ గురించి తెలియజేశారు. ఈ విధానాన్ని వేదికపై ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. చాలా మంది సీపీఆర్ని సమయానికి అందుకోలేక చనిపోతున్నారని, సీపీఆ్ర అవగాహన అందరికీ తప్పనిసరని ఆమె అన్నారు. ఎస్వి వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ సాధారణ వ్యాధులకు వేదాల్లో పేర్కొన్న మూలిక, మంత్ర ఆధారిత చికిత్స పద్ధతులను తెలియజేశారు. గరుడ పురాణంలో మానవులకు సంక్రమించే వ్యాధులు, వాటి నివారణ పద్ధతులను తెలియజేశారని చెప్పారు. అరుణ పారాయణం ద్వారా డి విటమిన్ లభిస్తుందని, మహా మృత్యుంజయ మంత్రం ద్వారా అనారోగ్యం తొలగిపోతుందని తెలియజేశారు. స్విమ్స్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వనజాక్షమ్మ మాట్లాడుతూ ఒత్తిడి నివారణ ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని ఎలా అలవాటు చేసుకోవాలి అనే విషయాలను తెలియజేశారు. యోగ, ధ్యానాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని, తద్వారా శారీరక, మానసిక వికాసం కలుగుతుందని చెప్పారు. అనంతరం ఉద్యోగులతో ధ్యానం చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదేక ప్రతాప్ పలు యోగాసనాలు, ముద్రలు చేసి చూపి వాటి వల్ల కలిగే ఉపయోగాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్వీ సంగీత నృత్య కళాశాల విద్యార్థులు పలు అన్నమయ్య సంకీర్తనలకు చక్కగా నృత్యాభినయం చేశారు. ఈ కార్యక్రమంలో శ్వేత డైరెక్టర్ శ్రీమతి ప్రశాంతి, ఇఇ మనోహరం, డెప్యూటీ ఈవోలు గుణభూషణ్ రెడ్డి, గోవిందరాజన్, ఆనందరాజు, డిఎఫ్ఓ శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో పురుష ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముగిసిన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుక



ధర్మవరం, ఫిబ్రవరి 12, మనం న్యూస్: పట్టణంలోని దుర్గా నగర్ లో ఈనెల 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు శ్రీ శీతలా దేవి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడు తున్నాయి. ఇందులో భాగంగా 5వ రోజు ఆదివారం అర్చకులు, రుత్వికులు, ఆలయ కమి టీ, భక్తాదులు నడుమ విజయవంతంగా ముగిశాయి. ఉదయం ప్రత్యేక పూజలతో పాటు ధ్వజ ప్రోక్షణం, సర్వమంటప పీఠ పూజలు, యంత్ర ప్రతిష్ట, విగ్రహాల ప్రతిష్ట ,ప్రాణ ప్రతిష్ట ,వివిధ రకాల అభిషేక, అలంకారనాధులు గోధర్పణ, పూర్ణాహుతి, సంప్రోక్షణ శిఖర సహిత, సర్వజన దర్శనం, మంత్రపుష్పం లను అర్చకులు, రుత్వికులు వేదమంత్రాలు మంగళ వాయి ద్యాల నడుమ నిర్వహించారు. అనంతరం దాదాపు 5వేల మందికి పైగా భక్తాదులకు భోజనమును పంపిణీ చేశారు. ఉదయము నుండి సాయంత్రం వరకు భక్తాదులతో దేవాలయం కిట కిటలాడింది. ప్రతిరోజు పూజా కార్యక్రమాలను పార్నంది ప్రసాద్ శర్మ పర్యవేక్షణలో, జ్యోతిష్య ఆగమ పండితులు రాధా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ హోమాలు పారాయణధులు ఆరు మంది రూత్వీకుల సహకారంతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భక్తులకు భోజనాన్ని పంపిణీ చేశారు.ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకల లో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, జనసేన పార్టీ మధుసూదన్ రెడ్డి, టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీ రామ్ ల ను ఆలయ కమిటీ వారు పూర్ణ కుంభం తో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నీర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సాకే చిన్నకృష్ణ ,బెస్త రామకృష్ణ మాట్లాడుతూ ఈ ఆలయ నిర్మాణముకు121 మంది 5 లక్షల నుండి10,116 రూపాయల వరకు నగదును విరాళంగా ఇచ్చిన వారందరికీ కూడా ప్రత్యేక కృతజ్ఞతలతో పాటు ప్రత్యేక పూజలు కూడా చేయించారు. ఐదు రోజులపాటు నిర్వహించిన ఈ మహోత్సవ వేడుకలను విజయవంతం చేసిన అందరికీ, పేరుపేరునా, ఆలయ కమిటీ సాకే చిన్నకృష్ణ ,బెస్త రామకృష్ణ లతోపాటు సభ్యులు కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడి నిర్మాణ సేవాకర్తలు సింగంశెట్టి రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, గౌరవం రాము ,పసులూరి పెద్ద పోతులయ్య, పంకం నాగరాజు, అంకె నారాయణ స్వామి, బాబయ్య, ఎర్ర జిన్నెల అశ్వత్థ నారాయణ తోపాటు అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

## ఖురాన్ కంఠస్థ పోటీల్లో మొదటి బహుమతి కైవసం చేసుకున్న ధర్మవరం విద్యార్థి



ధర్మవరం, ఫిబ్రవరి 12, మనం న్యూస్: విజయవాడలో ఆదివారం ఏటిపి హాల్‌లో.. యునైటెడ్ ఫోరం ఫార్ కురానిక్ స్టడీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్య ఖురాన్ కంఠస్థ ప్రతిభ రాష్ట్ర పోటీలలో బి-గ్రూప్‌లో శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన మహమ్మద్ రైహాన్ ఏపీ రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్ చేతులమీదుగా మెమొంటోనీ అందుకోవడం జరిగిందని తల్లిదండ్రులు ఇర్ఫాన్ భాష, తస్లీమ్‌లు తెలిపారు. మా కుమారుడు పట్టణంలోని బడేసాబ్ వీధిలో మున్సిపల్ ఉర్దూ స్కూల్లో రెండవ తరగతి చదువుతున్నాడని తెలిపారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం.ఇర్ఫాన్ అలీతోపాటు ఉపాధ్యాయ బృందం, వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాజీ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు



గోరంట్ల, ఫిబ్రవరి 12, మనం న్యూస్: మాజీ మంత్రి... మాజీ పిసిసి అధ్యక్షులు నీలకంఠాపురం రఘువీరా రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా రఘువీరా రెడ్డి అభిమానులు,పార్టీ నాయకులుపెద్ద ఎత్తున నీలకంఠాపురం లోని అతని స్వగృహానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలు సందర్భంగా గోరంట్ల మండలానికి చెందిన పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పాలసముద్రం నరసింహులు, గోరంట్ల మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ బోయ లక్ష్మీనారాయణ రఘువీరా రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....మా ప్రియతమ అభిమాన నాయకులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అఖిల భగీరథుడు నీలకంఠాపురం రఘువీరా రెడ్డి మరియు వారి కుటుంబ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నీలకంఠేశ్వర స్వామి ఆశీస్సులతో ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు మరొక్క సారి తెలిపారు.

## అమ్మవారి ఆలయ పురం నిర్మాణానికి విరాళాల వితరణ



చంద్రగిరి, ఫిబ్రవరి 12, మనం న్యూస్ : సత్య ప్రమాణాలకు కొలువైన చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలాస్థాన ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి చంద్రగిరిలోని స్థానిక పాతపేటకు చెందిన చేగు గ్రూప్, రాయల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్స్ అధినేత చేగు ప్రశాంత్ గుప్తా వితరణ చేశారు. ఆదివారం చేగు లక్ష్మీనారాయణ గుప్తా ఆధ్వర్యంలో చేగు టీమ్ గ్రూపు సభ్యులు సమక్షంలో రూ1,01,116/లు చెక్కును పాలకమండలి చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, పాలకమండలి సభ్యులకు అందజేశారు. విరాళాల దాతలకు అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా టీమ్ గ్రూపు సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి సేవలో ఆలయ నిర్మాణానికి తమ వంతు విరాళాలు సేకరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చేగు టీమ్ గ్రూప్ సభ్యులు యు గురుమూర్తి రెడ్డి, ఎ ఆదినారాయణ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సురేష్ రెడ్డి, సిరిపి రెడ్డి, సురేష్ రెడ్డి, పచ్చర్ల పురుషోత్తం, దినేష్ రెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ నా గురించి ఎక్కడా మాట్లాడలేదు



తిరుమల, ఫిబ్రవరి 12, మనం న్యూస్: రాష్ట్రంలో వెన్ను పోటుదారులు ఏకమవుతున్నారని, జగన్‌కు వెన్నుపోటు పొడిచి చంద్రబాబు చెంతకు కొందరు చేరుతున్నారని ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి అన్నారు. ఆదివారం వీఐపీ ప్రారంభ విరామదర్శన సమయంలో ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. నారా లోకేష్ వ్యక్తిగతంగా ఎక్కడ కూడా నాపై విమర్శలు చేయలేదని, తన సామాజిక వర్గం, బెంగుళూరు నుంచి తెచ్చుకున్న ఓ ముఠా రెచ్చగొట్టే కార్యక్రమం చేస్తున్నారనీ ఆయన మండిపడ్డారు.రాష్ట్రంలో పేదల ఇంటి నిర్మాణం మొదటి దశ పనులు కూడా మొదలుపెట్టలేనీ స్థితిలో ప్రభుత్వం ఉందని ఓ విలేఖరి అడిగిన ప్రశ్నకు ఆయన జవాబు ఇస్తు గతంలో చంద్రబాబు నాయుడు ఓటు కోసం పేదల నెత్తురు తాగరాన్నారు.3650 ఇళ్లకు ముఖ్యమంత్రి జగన్ డబ్బులు త్వరలో విడుదల చేస్తారని ఆయన తెలిపారు..

## దశాబ్ద కాలంగా ఉన్న బీటీ, సీసీ రోడ్డు సమస్యను పరిష్కరించిన గుంతకల్లు ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు, ఫిబ్రవరి 12, మనం న్యూస్: గుంతకల్లు మండలం ఎన్ వెంకటంపల్లి, దంచర్ల నుండి శ్రీ కదిరి లక్ష్మీనరసింహ స్వామి, పెద్ద కదిరప్ప స్వామి కొండ వరకు బీ టి అండ్ సీ సీ రోడ్డు ను ఎమ్మెల్యే వై వి ఆర్ పరిష్కరించారు. సౌకర్యం లేక స్వామివారిని దర్శించుకునేందుకు వెళ్లిన భక్తులు నానా ఇబ్బందులు పడుతుండడంతో ఎన్నికల సమయంలో గ్రామంలో పర్యటించిన ఆయన దృష్టికి గ్రామస్తులు సమస్య తీసుకు వచ్చారు. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వై.వెంకటరామి రెడ్డిహామీ ఇచ్చారు. అందులో భాగంగా హామీని పూర్తిగా నెరవేరుస్తూ బీటీ, సిసి రోడ్డు పనులు పూర్తి కావడంతో కదిరి లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవం సందర్భంగా అక్కడికి వెళ్లిన స్వామి వారి భక్తులందరూ సంతోషిస్తూ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డికి ప్రతి ఒక్కరూ ధన్యవాదాలు తెలియజేశారు.

## శివ మాలదారుల ఇరుముడి కార్యక్రమం

రొద్దం, ఫిబ్రవరి 12, మనం న్యూస్: మండలంలోని గోని మేకలపల్లిలో శివ మాలదారులు ఇరుముడి కార్యక్రమం గురుస్వామి వెంకటశివ స్వామి శివస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు ముందుగా ఆ పరమేశ్వరుడు శ్రీ మల్లికార్జున స్వామి పటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మనం రిపోర్టర్ ఆంజనేయులు స్వామి అశ్వర్థ స్వామి రామచంద్ర స్వామి డిష్ చంద్ర స్వామి చిన్న మైలారి స్వామి కేటీ రవి స్వామి పాల్గొన్నారు

## 19న చిదంబరేశ్వర స్వామి రథోత్సవం

కూడేరు, ఫిబ్రవరి 12, మనం న్యూస్: మండల పరిధిలోని మరుట్ల మూడవ కాలనీ లో ఈనెల 19వ తేదీన చిదంబరేశ్వర స్వామి రథోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు. 18వ తేదీ స్వామివారు జలాశయం వెళ్లి.. తిరిగి సాయంత్రం ఊరేగింపుగా దేవాలయం చేరుకుంటారన్నారు. అనంతరం పానక పన్నీరు, తీర్థ ప్రసాదాల వితరణ ఉంటుందని.. మైక్ ద్వారా భజనలు ఏర్పాటు చేసి జాగరణ చేస్తామన్నారు. 19వ తేదీ రథోత్సవ కార్యక్రమం, రాతిదూలం లాగుడు పోటీలకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, ఎంపీ తలారి రంగయ్య విచ్చేస్తారన్నారు. 19న అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయడంతోపాటు బందోబస్తు కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ కమిటీ సభ్యులు ఎస్సు సత్యనారాయణకు ఆహ్వాన పత్రిక అందజేశారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



గోరంట్ల, ఫిబ్రవరి 12, మనం న్యూస్: పట్టణంలోని ఎస్.ఏ.పీ.ఎస్ జూనియర్ కళాశాలలో 1992-94 విద్యా సంవత్సరంలో ఇంటర్ చదివిన విద్యార్థులు బ్యాచ్ ఆదివారం 'గెట్ టు గెదర్' కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపల్ కెంపుల లక్ష్మీనారాయణ, అధ్యాపకులు రామాంజనేయులు, వర్మ, రమణారెడ్డి, రమేశ్, నాన్ టీచింగ్ స్టాఫ్ రామకృష్ణ, నరసింహులు హాజరయ్యారు. 30 సంవత్సరాలు తరువాత మళ్లీ విద్యార్థులందరూ ఒక్కటి కావడం ఆనందంగా ఉందని వక్తలు అన్నారు. ఇది మంచి సంప్రదాయమని కొనియాడారు. నాలుగు గ్రూపుల విద్యార్థులు కలసి ఇంత పెద్ద ప్రోగ్రాం నిర్వహించడం మాటల్లో చెప్పలేకపోతున్నామని పార్కొన్నారు. తమ కళాశాల విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వంగా ఉందని చెప్పారు. విద్యార్థులు సైతం తమ నేపథ్యం చెబుతూ తమ ఉన్నతికి దోహదపడిన అధ్యాపకులను, వారితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కళాశాలలో తాము చదివిన రోజుల్లో చేసిన అల్లరిని గుర్తుచేసుకొని పులకించిపోయారు. ప్రధానంగా కార్యక్రమాల నిర్వహణ, రుచికర వంటలు తయారు చేయించడంలో కీలకపాత్ర పోషించిన శ్రీనివాస్ నాయక్, అలీ షేర్, రంజిత్ నాయక్, కరావులల్లి వెంకటరెడ్డి, పద్మలత, మల్లాపల్లి మహమ్మద్, టీవీస్ రాజా, కమ్మలవాండ్లపల్లి గంగాధర్ కృషిని అందరూ అభినందించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలతో ఫంక్షన్ హాల్ హోరెత్తిపోయింది.

# కెమికల్ పరిశ్రమలతో సమాధి కానున్న భవిష్యత్ తరాలు

హిందూపురం రూరల్, ఫిబ్రవరి 12, మనం న్యూస్: సత్యసాయి జిల్లా హిందూపురం రూరల్ గొళ్ళపురం గ్రామపంచాయతీ యందు కెమికల్ పరిశ్రమల ద్వారా కెమికల్ వాటర్‌ని యదేచ్ఛగా భూమిలో వదులుతున్న పరిశ్రమలు నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్న ప్రభుత్వ యంత్రాంగం ఇలాగే కొనసాగితే గోళ్లపురం గ్రామపంచాయతీ కనుమరుగయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. పరిశ్రమల్లో గ్రామ ప్రజలకు 70% ఉద్యోగాలు ఇస్తానని నమ్మబలికి ఇంతవరకు ఉద్యోగాలు కలగానే మిగిలిన వైనం పరిశ్రమంలో నుంచి వెలబడే వ్యర్థాలను భూమిలో కలుషితం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నరు ఇటువంటి పరిశ్రమలపై వెంటనే చర్యలు తీసుకొని ప్రజలను భవిష్యత్ తరాల యువతను పిల్లలను కాపాడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. అర్ధరాత్రి వచ్చి పెద్ద పెద్ద కంటైనర్లలో గ్రామ కంటానికి ఆనుకుని ఉన్న కొత్త కుంట చెరువులో వదులుతున్న వైనం. ఇంత జరిగినా పట్టించుకోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు పరిశ్రమల నుండి ఎంత కమిషన్ తీసుకుంటున్నారు అని అనుమానం వ్యక్తం చేస్తూ విస్మయం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు.



## బెస్ట్ కళాశాల ఎన్‌సీసీ అధికారి

# కిరణ్ కుమార్‌కు రాష్ట్రస్థాయి పురస్కారం

బళ్లారి, ఫిబ్రవరి 12, మనం ప్రతినిధి: నగరంలోని ప్రతిష్టాత్మక మైన విద్యాసంస్థలలో ఒకటైన బళ్లారి ఎడ్యుకేష నల్ సర్వీసెస్ ట్రస్ట్ విద్యాసంస్థల్లో ఎన్‌సీసీ అధికారిగా పనిచేస్తున్న, కిరణ్ కుమార్‌కు రాష్ట్ర స్థాయి పురస్కారం లభించింది. 2022-23లో ముఖ్యమంత్రి అవార్డుకు ఎంపికైన కిరణ్ కుమార్‌కు, కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మాయ్ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న నేపథ్యంలో, బళ్లారి ఎడ్యుకేషనల్ సర్వీసెస్ విద్యాసంస్థ కళాశాలలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ, కిరణ్ కుమార్ కు ముఖ్యమంత్రి అవార్డు లభించడం జిల్లాకే గొప్ప గౌరవం లభించినట్లు అయిందన్నారు. క్రమశిక్షణ గల అధికారిగా, గురు సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తూ కిరణ్ కుమార్ గతంలో సైతం తనకున్న ప్రతిభ వల్ల, మహారాష్ట్రలోనూ, ఢిల్లీలోనూ అత్యున్నత వారటలను అందుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రతిష్టాత్మకమైన రాష్ట్ర ముఖ్యమంత్రి అవార్డు అందుకున్న సందర్భంగా కిరణ్ కుమార్ ను, బెస్ట్ విద్యాసంస్థల చైర్మన్, కోనంకి రామప్ప, ఉపాధ్యక్షుడు కొనంకి తిలక్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, మేనేజ్మెంట్ కమిటీ ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.



# వివిధ శుభ కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే ఈరన్న

మడకశిర, ఫిబ్రవరి 12, మనం న్యూస్: ఆదివారం మడకశిర నియోజకవర్గంతో పాటు కర్నాటకలో జరిగిన వివిధ శుభకార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జీ,మద్దనకుంట ఈరన్న హాజరయ్యారు. అమరాపురం మండలం మాజీ ఎంపీటీసీ తిప్పేస్వామి కుమారుడి వివాహంనకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. బసవనపల్లికి చెందిన టిడిపి యువనాయకుడు ప్రవీణ్ కుమార్ పెళ్లికిలో పాల్గొని కొత్త జంటను దీవించారు.అగళి మండలం ఇనగలూరు సీనియర్ నాయకుడు క్యాతప్ప మరదలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.అగళి కల్యాణ మండపంలో జరిగిన పెళ్లికి హయారయ్యారు. తుమకూరులో జరిగిన టిడిపి నాయకుడు వినోద్ నూతనంగా నిర్మించిన గృహప్రవేశం కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో బిసి సాధికారత వక్కలిగా కన్వీనర్ విఎం పాండురంగప్ప,నాయకులు జయరామప్ప, కెంచప్ప,నరసింహమూర్తి, నాగోజీ, పరమేశ్వర ప్ప,మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.



## గొర్తిపల్లిలో ఘనంగా చౌడేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్ఠ

**- పాల్గొన్న ఎమ్మెల్యే సుబ్బా రెడ్డి**

బాగేపల్లి, ఫిబ్రవరి 12, మనం న్యూస్: చిక్కబల్లాపూర్ జిల్లా బాగేపల్లి తాలూకా పరిధిలోని గొట్టిపల్లి గ్రామం లో నూతనంగా నిర్మించిన చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రతిష్ట సందర్భంగా హోమాలు నిర్వహించారు. ఆలయాన్ని ప్రత్యేక పుష్పాలంకరణతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.. ప్రతిష్టను పురస్కరించుకొని బాగేపల్లి ఎమ్మెల్యే ఎస్ ఎన్ సుబ్బా రెడ్డి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.. తాలూకా పరిధిలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపట్టారు..

## మండలి ఎన్నికల దృష్ట్యా డయల్ యువర్ కమిషనర్, స్పందన రద్దు

**- కమిషనర్ అనుపమ అంజలి**

తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 12, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి జరగనున్న ఎన్నికలు దృష్ట్యా మార్చి 22 వరకు ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న డయల్ యువర్ కమిషనర్ అదేవిధంగా అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేసారు. తదుపరి డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమం మార్చి 27 సోమవారం నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందన్నారు. తిరుపతి నగర ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని కమిషనర్ అనుపమ అంజలి కోరారు.

## వైద్య శిబిరం విజయవంతం



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 12, మనం న్యూస్: పేదలకు సైతం మెరుగైన వైద్యమే లక్ష్యంగా శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్, ఎంజిఎం హాస్పిటల్స్ సంయుక్తంగా తొట్టంబేడు మండలం కొత్తకండ్రిగ గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. సుమారు వంద మంది గ్రామస్తులు శిబిరంలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు. వైద్యులు ఉచితంగా మందులు, సలహాలు, సూచనలు అందజేశారు. వైస్ ఎంపీపీ పెద్దాసరి గెరటారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కామేష్, గౌరవాధ్యక్షుడు వీసీ వెంకటయ్య, సహాయ కార్యదర్శి బత్తెయ్య, ఏపీఆర్వో నత్తం హరిబాబు, ఎంజీఎం వైద్యులు దినేష్, జంబు రాజన్, రూపేష్, దిలీప్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 18న శివకోటి మహోత్సవం

రామకుప్పం, ఫిబ్రవరి 12, మనం న్యూస్ : రామకుప్పం మండలం చెల్దిగానిపల్లి గ్రామపంచాయితీ భూరగమాకుల గ్రామంలో నెలకొనియున్న శ్రీశిద్దేశ్వరస్వామీ ఆలయంలో 18 తేదీన శివకోటిమహోత్సవం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు 18 తేదీ నుండి 19 తేదీ రెండు రోజులుశివకోటి మహోత్సవాలు సందర్భంగా గ్రామంలో నెలకొనియున్న ఆమూరు శిద్దేశ్వరస్వామీ శ్రీ పార్వతిదేవి శ్రీబసవేశ్వరస్వామీ శ్రీ సుబ్రహ్మణ్యస్వామీ దేవాలయాలునందు శివకోటి పారాయణం జరుగుతుందన్నారు రెండు రోజులు జరగబోవు శివకోటి ఉత్సవాలకు చుట్టూ ప్రక్కల గ్రామాలనుండి అనేకమంది భక్తులు తరళివచ్చి స్వామివారికి పూజాలు నిర్వహించి మొక్కులు తీర్చుకుంటారని గ్రామస్తులు తెలియజేశారు.

## పెద్ద శేష వాహనంపై ఊరేగిన ఎల్లమ్మ



చంద్రగిరి, ఫిబ్రవరి 12, మనం న్యూస్ : చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ పెద్ద శేష వాహనంపై ఊరేగించారు. ఆదివారం ఐతే పల్లి గ్రామానికి చెందిన ఓరుగొండ సుధాకర్, గిరిధర్ కుటుంబ సభ్యులు పెద్ద శేష వాహనానికి ఉభయ దాతలుగా వ్యవహరించారు. వీరికి ఆలయ పాలకమండలి చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, ఈవో పుట్టా రామకృష్ణారెడ్డి దర్శన ఏర్పాట్లు గావించి, తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంకాలం 7 గంటలకి అమ్మవారి ఉత్సవమూర్తులను పడి కావలికి తీసుకువచ్చి, పెద్ద శేష వాహనం పై అధిష్టించి సుగంధ పరిమళ వివిధ పుష్పాలు, బంగారు ఆభరణాలతో అలంకరించి, ధూప దీప నైవేద్యాలు సమర్పించి, ఆలయం నుంచి అంగరంగ వైభవంగా బ్యాండు, మంగళ వాయిద్యాలు నడుమ శ్రీ మూలస్థాన ఎల్లమ్మ పట్టణ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చింది. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు కోలా మల్లికార్జున (మల్లీ), శిరీష్ కుమార్, వేమారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## రెండు పార్టీలు ప్రజల్లోకి వెళ్ళే పరిస్థితి లేదు

### బీజేపీ నేత సత్యకుమార్



అనంతపురం, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): ఏపీలో అధికార వైసీపీ, విపక్ష టీడీపీపై విరుచుకుపడ్డారు బీజేపీ నేత, జాతీయ కార్యదర్శి సత్యకుమార్. అనంతపురంలో ఆయన మాట్లాడుతూ.. రెండు రోజుల కిందట జగనాసుర రక్తచరిత్ర అని టీడీపీ పుస్తకం విడుదల చేసింది. టీడీపీని సమర్థించక పోయినా అందులో నిజం ఉంది. రెండు పార్టీలు టైటిల్ పెట్టి బుక్కులు వేశారు. వివేకానందరెడ్డి కేసులో అసలైన సూత్రధారులు ఎవరు అన్నది తేలాలి. ఇప్పటికే పాత్రదారులు లోపల ఉన్నారు. ఏ ప్యాలెస్ నుంచి ఏ టైంలో ఎంతసేపు మాట్లాడారు అన్నది విచారణలో బయటికి వస్తుంది. లిక్కర్ స్కాంలో ఎవరు ఉన్నా చట్టం ప్రకారం శిక్ష తప్పడం లేదు. రెండు పార్టీల విమర్శలతో ఏపీలో అభివృద్ధిపై చర్చ చేయలేదు. మార్చి 13 న ఎమ్మెల్సీ ఎన్నిక ఉంది. జగన్ నాలుగేళ్ళలో ఏమి చేయక పోగా అన్ని వర్గాలను మోసం చేశారు.ప్రజల్లోకి వెళ్ళే పరిస్థితి లేదు. గతం లో చేసిన టక్కుటమార విద్యల తో గెలవాలని చూస్తున్నారు. రాష్ట్రానికి ఫ్యాక్టరీ లు తెమ్మంటే దొంగ ఓట్లు ఫ్యాక్టరీ తెచ్చారు. పెద్ద ఎత్తున దొంగ ఓట్లు నమోదు చేశారు. వాటి పై ఎన్నికల కమిషన్ కి ఆధారాలతో ఫిర్యాదు చేస్తాం. రేపు జరిగే ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడి ముందస్తుకు వెళ్ళాలి అని చూస్తున్నారని విమర్శించారు సత్య కుమార్.

## వైసీపీ సర్కార్ దివాలా తీసింది



కర్నూలు, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): వైకాపా ప్రభుత్వంపై కేంద్రమంత్రి దేవ్ సింహ్ చౌహాన్ విమర్శలు గుప్పించారు. ఏపీ ఆర్థిక పరిస్థితి బాగోలేదని.. పూర్తిగా దివాలా తీసిందన్నారు. వాలంటీర్ల ద్వారా విపక్ష నేతలను భయపెడుతున్నారని ఆరోపించారు. కర్నూలు జిల్లా ఆదోనిలోని వాసవీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీలో మద్యం, ఖనిజ సంపద ద్వారా వచ్చే ఆదాయంతో ప్రభుత్వం నడుస్తోందన్నారు. ఆ ఆదాయమంతా ఎక్కడికి పోతోందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు రోడ్ల మీద ఉన్నారని, వస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు.దేశంలో తొమ్మిదేళ్ల మోదీ పాలనలో అద్భుతాలు సృష్టించారని కేంద్రమంత్రి అన్నారు. సాంకేతికతతో కూడిన పారదర్శక పాలన అందిస్తున్నారని తెలిపారు. ఒక వ్యక్తి, ఒక వర్గం కాకుండా అందరూ ఎదగడానికి భాజపా కృషి చేస్తోంద న్నారు. గతంలో యూపీఏ ప్రభుత్వం పేదల పేరుతో రాజకీయం చేసిందని విమర్శించారు. గ్రామంలో రోజువారి వేతనం రూ.16పైన ఉంటే దారిద్ర్య రేఖకు పైన ఉన్నట్లు పేదలను ఇబ్బంది పెట్టిందన్నారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర నాయకులు విట్టా రమేశ్, రాష్ట్ర నాయకులు పార్థసారథి, జిల్లా అధ్యక్షుడు రామస్వామి, మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ జైన్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న దేవల రమణ



రేణిగుంట, ఫిబ్రవరి 12, మనం ప్రతినిధి : రేణిగుంట మండలంలోని వడ్డి మిట్ట గ్రామము వద్దనున్న ప్రభుత్వ ఆసుపత్రి వెనుక భాగంలో గల మూతబడిన కరెంట్ ఫోళ్ల ఫ్యాక్టరీ నీళ్ల తొట్టిలో గర్భంతో ఉన్న ఆవు పడిపోవడం జరిగింది. బయటికి రాలేని స్థితిలో కొట్టుమిట్టాలాడుతూ అరుపులతో ఉన్న పరిస్థితిని గమనించిన మనసు చేలించిన దేవల రమణ తమ కుటుంబ సభ్యులతో కలసి నీళ్ల ట్యాంకులొ పడి ఉన్న మూగజీవిని సతవిధాలుగా ప్రయత్నించి బయటకు తీశారుమూగ జీవి బయటకు తీయడం తనకు చాలా సంతోషంగా ఉందని ఎవరికి ఎటువంటి హాని కలిగించని మూగజీవులు పట్ల అందరూ ఇలాంటి విపత్కర పరిస్థితులు చోటు చేసుకున్నప్పుడు తమ వంతు సాయం చేయవలసిందిగా కోరారు.

## నేడు కుప్పంలో పట్టుబడ్డ ద్విచక్రవాహనాలు వేలం...

రామకుప్పం, ఫిబ్రవరి 12, మనం న్యూస్: రామకుప్పం మండల పోలీస్టేషన్ పరిధిలో వివిధకేసుల్లో పట్టుబడిన 4ద్విచక్రవాహనాలను కుప్పంలో వేలం వేయబడుతున్నట్లు ఆదివారం రామకుప్పం ఎస్. ఐ తెలిపారుహోండా డ్రీం ఏ. పి.03 బి. జి.2967 మరియు హోండా సిబియునికార్న్ టి. ఎన్.83బి 3167 మరియు హీరో స్పండర్ ప్రో టి. ఎన్.24 ఏ. సి 9668.మరియు టి వి. ఎస్ విక్టర్ ఏ. పి.0.31636 కుప్పంలో నేడు మధ్యాహ్నం 3 గంటలకు సెబ్ నందు వేలం వేయబడుతుంది ఆసక్తిగలవారు వేలం పాల్గొవచ్చని ఎస్. ఐ తెలిపారు.

## కేంద్రం తక్షణం బీసీల జన గణన జరపాలి: కాంగ్రెస్ నేత రఘువీరారెడ్డి



అమరావతి, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): ఏపీలో స్తబ్ధుగా ఉన్న మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత ఎన్.రఘువీరా రెడ్డి మళ్లీ యాక్టివ్ అవుతున్నారు. సమాజంలో కులాల తీసివేత సాధ్యం కాదన్నారు. యాబై ఏళ్ల క్రితం బీపీ మండల్ బీసీ జనగణన చేయాలని రిపోర్ట్ ఇస్తే ఇప్పటి వరకు అమలు జరగలేదు.కేంద్రం తక్షణం బీసీల జన గణన జరపాలన్నారు. బీపీ మండల్ కమిషన్ రిపోర్ట్ అమలు చేయాలి. చట్ట సభలలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ లు రావాల న్నారు రఘువీరారెడ్డి. జనాభా ప్రాతిపదికన 52 శాతం విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్‌లు ఇవ్వాలి.బీసీల కుల జన గణన జరగాలి. బీహార్, రాజస్తాన్ ప్రభుత్వాలు బీసీ జనగణన చేస్తున్నారు... బీపీ మండల్ సిఫారసులు అమలయ్యే వరకు పార్టీల కు అతీతంగా నాయకులు అందరూ పోరాటం చేయాలన్నారు. మంత్రులతో బీసీ నాయకుల అజెండా సాధనా ప్రమాణం చేయించారు మాజీ మంత్రి రఘువీరా రెడ్డి. ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలు బీసీల జనగణన గురించి కేంద్రంపై పోరాటం చేస్తున్నాయి.

# లోకేష్ పాదయాత్రతో ఎటువంటి ప్రయోజనం లేదు!

### - ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



రేణిగుంట, ఫిబ్రవరి 12, మనం న్యూస్ : రేణిగుంట పట్టణంలోని గాజుల మన్యం నందు స్థానికుల కోసం ఏర్పాటు చేసినశివానంద ధామం ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిజువ్వల మోహనరామి రెడ్డి, ఆధ్వర్యంలో స్వర్ణముఖి తీరాన ఏర్పాటుచేసిన, శివానంద దామాన్ని తన సొంత నిధులతో తన సొంత ఊరు అయినటువంటి స్థానికుల కోసం కర్మకాండ జరుపుకునే అదృష్టాన్ని అందరికీ కలగాలని ఆ భగవంతుని ఆశీస్సులతో తాను ముందుకు వచ్చానని తెలిపారు. ప్రారంభోత్సవంలో పాల్గొన్న శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర పై ధ్వజమెత్తారు. పాదయాత్రలు చేస్తే బరువు తగ్గడం తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని అలా చేయాలంటే ప్రజల ఆదరణ ఉండాలని ఏది పడితే అది ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప లోకేష్ ఎటువంటి రాజకీయ అనుభవం లేదని తన తండ్రి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆడిస్తున్న ఆటలో ఇతను ఒక కీలుబొమ్మలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. గతంలో పాదయాత్ర అంటే ఏంటో తెలిసేలా ప్రజల మధ్య తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొని అన్ని తానే వేల కిలోమీటర్లు నడిచి ఊరువాడ గ్రామం వీధి తేడా లేకుండా రాత్రి పగలు నిద్ర లేకుండా పాదయాత్ర చేసినటువంటి ఏకైక వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి మా అధ్యక్షులు వర్యులు జగన్మోహన్ రెడ్డి అటువంటి ఆయనతో లోకేష్ ని పోల్చడం మా అధినేత పేరు ఎత్తే అర్హత కూడా లోకేష్ లేదని స్పష్టపరిచారు. అభివృద్ధి అంటే ఏంటో ప్రజలను అడిగితే తెలుస్తుంది. ఊరికే మాట్లాడితే ఈసారి ఊరుకునేది లేదని మీడియా ముఖంగా నారా లోకేష్ పై సవాళ్ళు విసిరారు. తన స్థాయికి తగిన మాటలు మాట్లాడితే బాగుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల ఇంచార్జ్ పవిత్ర రెడ్డి, ఎంపీపీ అత్తూర్ హరి, వైయస్సార్సీపి నాయకులు జువ్వల దయాకర్ రెడ్డి, రేణిగుంట సర్పంచ్ నగేష్, గాజుల మండలం సర్పంచ్ రమేష్, జువ్వల వంశస్థులు పాల్గొన్నారు.

# 'వినరో భాగ్యము విష్ణు కథ' సినిమా ఆడియో ఆవిష్కరణ

### - దేశమంతా పరపతిరా.. తిరుపతి





తిరుపతి ప్రెస్ క్లబ్, ఫిబ్రవరి 12, మనం న్యూస్ :. తిరుపతిలో వినరో భాగ్యము విష్ణు కథ సినిమా ఆడియో అవిస్కరణ కార్యక్రమంలో తాళ్ళపాక అన్నమాచర్యుల 12 వ వారసులు చే , దేశమంతా పరపతిరా .. తిరుపతి అనేపాటను ఆవిష్కరించారు. ఈ చిత్ర కథానాయకుడు కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ గొడదూకి వచ్చి సినిమా చూసిన రోజులు గుర్తుచేసుకున్నారు.దేశం మొత్తం మీద పరపటిరా ... తిరపతి పేరు మోతరా ....జల్సా సినిమా ను కష్టపడి చూసాను ఫ్రెండ్స్తో నేడు గీతా ఆర్ట్స్ పిక్చర్ లో నటించడం నా అదృష్టం , నేను తిరుపతి బైరాగి పట్టెడలో గోబీ బాగా తినేవాన్ని అని తన జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఈ సినిమా చూసి ప్రుడ్ గా ఫీలవతారు ఇది ప్రామిస్ అన్నారు. వినరో భాగ్యము విష్ణు కథ ఈ సినిమా 18వ తేదీ శివరాత్రి రోజున విడుదలవుతుందని ఈ సినిమాను చూసి తప్పక తిరపతి పరపతి చాటేలా ఉందని అంటారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ చిత్రం కథానాయకి కాశ్మీరషా , డైరెక్టర్ కిషోర్ తిరుమల కిషోర్, ప్రొడ్యూసర్ భరద్వాజ్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నశేషవాహనంపై కృష్ణుడి అలంకారంలో ఊరేగిన కల్యాణ వెంకన్న

### - అలరించిన కేరళ వాయిద్యాలు





చంద్రగిరి, ఫిబ్రవరి 12, మనం న్యూస్ : శ్రీనివాస మంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఎంతో శోభాయమానంగా నిర్వహిస్తున్నారు. రెండవ రోజైన ఆదివారం ఉదయం 8 నుండి 9 గంటల వరకు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి శ్రీ మురళి కృష్ణుడి అలంకారంలో చిన్నశేష వాహనంపై చిద్విలాసం చేస్తూ భక్తులకు అభయమిచ్చారు. వేణు ఊదుతున్నట్లుగా దర్శనమిస్తూ సాగే స్వామి వారికి భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. భక్తజన భజన బృందాలు, కోలాటాలు, చెక్కభజనలు, మంగళ మేళాలు, కేరళా వాయిద్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టు కున్నాయి.శ్రీనివాస మంగాపురం భూలోక స్వర్గం లాగా గోవింద నామ స్మరణలతో అలరించింది.రెండో రోజు ఉదయం శ్రీ కల్యాణ వేంకటేశ్వరుడు ఒక్కరే ఐదు తలలు గల చిన్నశేష వాహనాన్ని అధిష్టించారు. చిన్నశేష వాహనం శ్రీవారి వ్యక్తరూపమైన పాంచభౌతిక ప్రకృతికి సంకేతం. కనుక ఈ వాహనం పంచ భూతాత్మకమైన విశ్వానికి, అందులో నివసించే జీవునికి వరాలిస్తుంది. విశ్వం కన్పించే శ్రీవారి ప్రకృతి అయితే, విష్ణువు ఆ ప్రకృతికి ఆధారమై, దాన్ని నడిపించేశక్తి. స్వామి విశ్వాన్ని రక్షించేవాడు కనుక శేషునిపై తానొక్కడే విహరిస్తాడు. ఐదు శిరస్సుల చిన్నశేషుని దర్శనం మహా శ్రేయోదాయకం అని పురాణాలు చెబుతున్నాయి.

స్నపన తిరుమంజనం.....

చిన్న శేష వాహనం పైన ఊరేగిన అనంతరం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉబయదేవేరులతో కూడిన కల్యాణ వెంకన్న ఉత్సవ మూర్తులకు వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ళు, పసుపు, చందనంలతో అభిషేకం చేసారు. పట్టు పీతాంబరాలు ధరింపజేసి నానావిధ పరిమళ పుష్పాలతో అలంకరింపజేశారు ధూప దీప నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.హంస వాహనంపై భక్తులకు దర్శనంబ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు రాత్రి 7 నుండి 8 గంటల వరకు హంస వాహనంపై స్వామివారు దర్శనమిచ్చారు. కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారిని చదువుల రాణి సరస్వతి దేవి గా వీణను ధరింప జేసినట్లు అలంకరించి హంస వాహనంపై ఉంచి తిరుమాడ వీధులలో ఊరేగించారు. దేవర ఎద్దులు గుర్రాలు ఏనుగులు ముందు వరుసలో నడుస్తుండగా భజన బృందాలు భజనలు చేస్తుండగా అంగరంగ వైభవంగా కళ్యాణ వెంకన్న భక్తులకు అభయమిస్తూ ఊరేగారు. భక్తులు సరస్వతి దేవి అలంకరణలో ఉన్న వెంకన్నకు ప్రత్యేక హారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

**పోటెత్తిన భక్తులు....**

రెండు సంవత్సరాల కోవిడ్ అనంతరం నిర్వహిస్తున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలను తిలకించటానికి భక్తులు తండోలు గా పోటెత్తారు. స్వామివారి దర్శనం చేసుకున్నారు. వాహన సేవలో పాల్గొని తనవి తీరా స్వామివారిని తిలకించారు. మన రాష్ట్రం నుంచే కాక వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులతో శ్రీనివాస మంగాపురం భక్తులతో జనసంద్రంగా మారింది. భక్తుల సౌకర్యార్థం స్వామివారి ప్రసాదమైన లడ్డు,వడ విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు. దర్శనార్థమై వచ్చే భక్తులకు ఉచిత ప్రసాదాలు అందించారు. ఆలయ ఆవరణలో ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఉచిత మందులు పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గురుమూర్తి, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, ప్రధాన కంకణ భట్టార్ బాలాజి రంగాచార్యులు,టెంపుల్ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర అధికారులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఏయూలో గంజాయి కలకలం..

## నలుగురి అరెస్ట్



విశాఖపట్నం, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): ఏపీలో ప్రతిరోజూ ఏదో ఒక ప్రాంతంలో గంజాయి గుప్పుమంటోంది. గంజాయి, మత్తుపదార్థాలు యథే చ్ఛగా రవాణా అవుతున్నాయి. తాజాగా ఆంధ్రా యూనివర్శిటీలో గంజాయి దొరకడం కలకలం రేపుతో ంది. ఆంధ్రావిశ్వవిద్యాలయంలో గంజాయి విక్రయిస్తున్నారు సెక్యూరిటీ గార్డులు. ఈనేపథ్యంలో సమాచారం అందుకున్న పోలీసులు దాడులు చేశారు. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు పోలీసులు. ఏయూ సెక్యూరిటీ ఆఫీసర్ కారు డ్రైవరే కీలక సూత్రధారిగా తేలింది. నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు. పరారీలో ఉన్న మరొకరి కోసం గాలిస్తున్నారు. రెండు వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నారు త్రీ టౌన్ పోలీసులు. చదువుల నిలయం ఏయూలో గతంలో గంజాయి వాడుతున్నారని ఆరోపణలు వచ్చాయి. తాజాగా సెక్యూరిటీ గార్డులే గం జాయిని రవాణా చేస్తూ అడ్డంగా దొరికిపోవడం సంచ లనంగా మారింది. అధికారులు ఇలాంటి చర్యల పట్ల అప్రమతంగా ఉండాలని, బాధ్యులను కఠినంగా శిక్షిం చాలనివిద్యార్థులు, విద్యార్థి సంఘాలు కోరు తున్నాయి. మరోవైపు రెండురోజుల క్రితం కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం చల్లపల్లిలో గంజాయి విక్ర యిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకు న్నారు చల్లపల్లి పోలీసులు. బాపట్ల జిల్లా రేపల్లె గ్రామానికి చెందిన మల్లవోలు ఆదిశేషు అతని భార్య వెంకటేశ్వర మ్మ, చల్లపల్లి కి చెందిన కోట అనిల్ కుమార్, చిలక అజయ్ అను నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 2.5 కేజీల గంజాయి, 3010 రూపాయల నగదు,3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకు న్నారు పోలీసులు.వీరు విజయవాడలో గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర నుంచి గంజాయిని తీసుకువచ్చి చల్లపల్లి, రేపల్లె గ్రామాలలో ఉన్న యువ తను గంజాయికి బానిసలుగా మారుస్తున్నట్లు అవని గడ్డ డి.ఎస్.పి మహబూబ్ బాషా తెలిపారు.

ఎన్జీవోల సహాయంతో యువతకు జిల్లా ఎస్పీ జాషువా ఆధ్వ ర్యంలో తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇప్పి ంచారు అధికారులు. చట్ట వ్యతిరే కమైన చర్యలకు పాల్పడితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకు నేందుకు వెనకాడమని అవనిగడ్డ డిఎస్పీ మహ బూబ్‌బాషా హెచ్చరించారు. పిల్లల కదలి కలపై, వారి మానసిక స్థితిపై ఒక కన్నేసి ఉంచాలని పోలీసులు సూచించారు.

# పాకిస్థాన్‌పై భారత్ ఘనవిజయం..

● **అర్ధశతకంతో రాణించిన రోడ్రిగ్స్**



కేప్‌టౌన్: మహిళల టీ20 వరల్డ్ కప్‌లో భారత జట్టు శుభారంభం చేసింది. పాకిస్థాన్‌తో కేప్‌టౌన్‌లో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని సాధించింది. పాక్ జట్టు తొలుత 150 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగా.. 3 వికెట్లు కోల్పోయి 19 ఓవర్లలోనే ఛేదించింది. భారత బ్యాటింగ్‌లో జెమీమీ రోడ్రిగ్స్ (53) అర్ధశతకంతో రాణించి భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. షెఫాలీ వర్మ (33), రీచా ఘోష్ (31) కూడా రాణించారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ (16), యాస్తికా భాటియా(17) రాణించలేకపోయారు. పాక్ బౌలర్లలో నష్రా సంధు 2 వికెట్లు, సదియా ఇక్బాల్ ఒక వికెట్ చొప్పున పడగొట్టారు.

మొదట బ్యాటింగ్ చేసిన పాక్ జట్టు 149 పరుగులు చేసింది. కెప్టెన్ బిస్మాహ్ మరూఫ్ (68, 55బంతుల్లో), అయేషా నసీమ్ (43, 25బంతుల్లో) రాణించడంతో పాక్ భారత్‌కు 150 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఆరంభంలోనే భారత బౌలర్లు పాక్‌ను 12.1 ఓవర్లలో 68/4కు తగ్గించారు. కానీ పాక్ ద్వయం అద్భుతంగా రికవరీ చేసింది. పాక్ బ్యాటర్లలో జవేరియా ఖాన్ (8), నిదా దర్ (0), సిద్రా అమీన్ (11), మునీబా అలీ (12) నిరాశపరిచారు. భారత బౌలర్లలో రాధా యాదవ్ 2.. దీప్తి శర్మ, పూజా వస్త్రాకర్ చెరో వికెట్ పడగొట్టారు.

## అలా జరుగుతుందని మేము అస్సలు ఊహించలేదు

### కెప్టెన్ రోహిత్ శర్మ



న్యూఢిల్లీ: నాగ్‌పూర్ వేదికగా ఆసీస్‌తో జరిగిన తొలి టెస్టులో టీమ్‌ఇండియా ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భారత్ 1-0 ఆధిక్యంలో నిలిచింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 10 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేయగా.. భారత్ 400 పరుగులు చేసి ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ 91 పరుగులకే కుప్పకూలింది. మ్యాచ్ ముగిసిన అనంతరం భారత కెప్టెన్ రోహిత్ శర్మ మాట్లాడాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ ఒక్క సెషన్‌లోనే కుప్పకూలుతుందని అస్సలు ఊహించలేదని పేర్కొన్నాడు. 'ఆస్ట్రేలియా కేవలం ఒక్క సెషన్‌లోనే కుప్పకూలుతుందని మేము అస్సలు ఊహించలేదు. బౌలింగ్‌లో తీవ్రంగా కష్టపడాలని మేము ముందే నిర్ణయించుకున్నాం. సెషన్ సెషన్‌కు ఆసీస్‌పై పట్టు సాధించాలని ప్రణాళిక వేసుకున్నాం. కానీ, ఆసీస్ ఒకే సెషన్‌లో ఆలౌట్ అవుతుందని అస్సలు అనుకోలేదు. పిచ్‌పై ఎటువంటి బౌన్స్ లేకపోవడం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. ఏది ఏమైనప్పటికీ, మా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఈ క్రెడిట్ అంతా వారికే దక్కాలి' అని రోహిత్ అన్నాడు.పిచ్‌ను భారత బౌలర్లకు అనుకూలంగా తయారు చేశారని వచ్చిన వార్తలను రోహిత్ కొట్టిపడేశాడు. 'ఆస్ట్రేలియా జట్టు మానసిక స్థితి గురించి నాకు తెలియదు. మేం ఇలాంటి పిచ్‌లపై ఆడాలని కోరుకుంటున్నాం. గత 3-4 సంవత్సరాలుగా ఇటువంటి పిచ్‌లపైనే ఆడుతున్నాం. మేమందరం ఇలాంటి పిచ్‌లపై ఆడుతూ పెరిగాం. కాబట్టి, డ్రెస్సింగ్ రూమ్‌లో పిచ్‌ల గురించి మాట్లాడటం లేదు. భారత్‌లోని పిచ్‌లపై పరుగులు సాధించాలంటే ఒక ప్రణాళిక ఉండాలి. స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కొంటున్నప్పుడు ఫుట్‌వర్క్ బాగుండాలి. విభిన్నంగా ఆడుతూ బౌలర్లపై కూడా ఒత్తిడి తీసుకురావాలి' అని హిట్‌మ్యాన్ వివరించాడు.

## కొత్త స్పిన్నర్‌ను రంగంలోకి దింపనున్న ఆసీస్



న్యూఢిల్లీ: నాగ్‌పూర్‌లో భారత్‌తో జరిగిన తొలి టెస్టులో ఘోర ఓటమిపాలైన ఆస్ట్రేలియా.. మిగిలిన మ్యాచ్‌లో ఇలాంటి ఫలితాలు పునరావృతం కాకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకుంటోంది. మొదటి టెస్టులో స్పిన్నర్లు కీలకపాత్ర పోషించారు. మ్యాచ్‌లో మొత్తం 30 వికెట్లు పడితే అందులో 23 స్పిన్నర్లు పడగొట్టినవే. సిరీస్‌లో మిగిలిన మ్యాచ్‌లలోనూ స్పిన్ ప్రధాన అస్త్రంగా మారనుందని అంచనాకి వచ్చిన ఆసీస్ కొత్త స్పిన్నర్‌ని రంగంలోకి దింపుతోంది. తొలి టెస్టు కోసం తుది జట్టులో చోటు దక్కని లెగ్ స్పిన్నర్ మిచెల్ స్వెప్సన్ స్థానంలో మరో ఎడమ చేతి వాటం మాట్ కుహ్నెమాన్‌ను జట్టులోకి తీసుకుంది. ఈ స్పిన్నర్ ఇప్పటివరకు అంతర్జాతీయంగా టెస్టు మ్యాచ్‌లు ఆడలేదు. నాలుగు వన్డేల్లో ఆరు, 36 టీ20ల్లో 27 వికెట్లు పడగొట్టాడు.'మొదటి టెస్టు ప్లేయింగ్‌లో మిచెల్ స్వెప్సన్‌కు చోటు దక్కలేదు. ఇప్పుడు అతడి భార్య ప్రెగ్నెంట్‌గా ఉంది. దీంతో ఆమె బాగోగులు చూసుకోవటానికి స్వెప్సన్ బ్రిస్బేన్‌కు తిరిగి వెళ్లనున్నాడు. అతడి స్థానంలో కుహ్నెమాన్ మిగిలిన మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడు. ఢిల్లీ టెస్టు (రెండో టెస్టు)లో పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటే ఆ మ్యాచ్‌లో నాథన్ లైయన్, టాడ్ మార్ఫీతో కలిసి కుహ్నెమాన్ స్పిన్ బాధ్యతలు పంచుకునే అవకాశం ఉంది' అని క్రికెట్ ఆస్ట్రేలియా అధికారిక ప్రకటనలో తెలిపింది. మరోవైపు, తొలి టెస్టులో విఫలమైన డేవిడ్ వార్నర్ స్థానంలో ఫామ్‌లో ఉన్న ట్రావిస్ హెడ్‌ని రెండో టెస్టులో తుది జట్టులోకి తీసుకుంటారని తెలుస్తోంది. ఫిబ్రవరి 17 నుంచి ఢిల్లీ వేదికగా రెండో టెస్టు ప్రారంభం కానుంది.

## ఆసీస్ జట్టుపై దుమ్మెత్తిపోస్తున్న మీడియా..



న్యూఢిల్లీ: ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా తొలిటెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఘోరంగా ఓడిపోయింది. ఇన్నింగ్ 132 పరుగుల తేడాతో ఓడిపోవడాన్ని ఆస్ట్రేలియా మీడియా జీర్ణించుకోలేకపోతోంది. ఆసీస్ టీమ్‌పై దారుణంగా విమర్శలు చేస్తోంది. ఈ ఓటమిని 'అవమానకరమైన ఓటమి'గా అభివర్ణిస్తోంది. రెండో టెస్టుకు మార్పులతో బరిలోకి దిగాలని సూచించింది. స్పిన్‌తో ఆసీస్‌కు చుక్కలు చూపించిన అశ్విన్, రవీంద్ర జడేజాలపై ప్రశంసలు కురిపిస్తోంది అక్కడి మీడియా.రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 91 పరుగులకే ఆలౌట్ కావడంపై నాగ్ పూర్ టెస్టులో పాట్ కమిన్స్ జట్టు అవమానానికి గురైంది అంటూ ఆస్ట్రేలియన్ బ్రాడ్ షీట్ రాసింది. ప్రత్యర్థి జట్టు 400 పరుగులు చేసిన చోట ఆస్ట్రేలియా తడబడిందని.. దీనికి పిచ్‌ను నిందించాల్సిన అవసరం లేదని పేర్కొంది. ట్రావిస్ హెడ్‌ను తుది జట్టులోకి తీసుకోకపోవడంపై తెలివితక్కువ పనిగా డైలీ టెలిగ్రాఫ్ పేర్కొంది.మాజీ ఆసీస్ కెప్టెన్ అలెన్ బోర్డర్ మాట్లాడుతూ.. ఇది మచ్చగా మిగిలిపోతుందని, సిగ్గు పడాలి అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ ప్రదర్శనతో ఆటగాలు ఇబ్బందిపడతారని.. అంత పేలవంగా ఉందని, ఆట ఇంత త్వరగా ముగుస్తుందని నమ్మడం కష్టం అని అన్నారు. మొదటి టెస్టులో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 177 పరుగులకు ఆలౌట్ అయింది. భారత్ మొదటి ఇన్నింగ్స్‌లో 400 పరుగులకు ఆలౌట్ అయి 223 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించింది. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా అశ్విన్ దెబ్బకు 91 పరుగులకే ఆలౌట్ అయింది.దీంతో ఇండియా ఇన్నింగ్స్ 132 పరుగుల భారీ తేడాతో గెలిచింది.

## 'నా ముఖం ఏం చూపిస్తావ్.. ముందు రీప్లే చూపించు'..

### కెమెరామెన్‌పై రోహిత్ సీరియస్



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్టులో భారత్ ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో టీమ్‌ఇండియా 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో మూడో రోజు ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ జరుగుతున్న సమయంలో ఓ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 17 ఓవర్ అశ్విన్ వేశాడు. ఈ ఓవర్లో బంతిని హ్యాండ్స్ కాంబ్ డిఫెన్స్ ఆడే ప్రయత్నం చేశాడు. అయితే, బంతి బ్యాట్‌కు తగలకుండా ప్యాడ్స్‌కు తగిలింది. దీంతో బౌలర్ అశ్విన్ ఎల్బీ కోసం అప్పీల్ చేశాడు. కానీ, అంపైర్ అది నాటౌట్ అని తల ఊపాడు. దీంతో కెప్టెన్ రోహిత్ శర్మ డీఆర్ఎస్‌కు వెళ్లాడు. ఈ సమయంలో కెమెరామెన్ అది ఔటా కాదా అని రీప్లేలను చూపించకుండా రోహిత్ శర్మను స్క్రీన్‌పై చూపించాడు. దీంతో రోహిత్ కాస్త అసహనానికి గురయ్యాడు. 'నన్నెందుకు చూపిస్తున్నావ్.. రివ్యూ చూపించు' అని కెమెరామెన్ వైపు చూస్తూ సీరియస్‌గా అన్నాడు. దీంతో పక్కన సూర్యకుమార్ యాదవ్, షమి, అశ్విన్ కాసేపు నవ్వుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇదిలా ఉండగా.. ఆ రివ్యూలో హ్యాండ్స్‌కాంబ్ ఔట్ అయినట్లు తేలింది. ఫిబ్రవరి 17 నుంచి భారత్, ఆసీస్ మధ్య ఢిల్లీ వేదికగా రెండో టెస్టు ప్రారంభం కానుంది.

## భారత్-ఆస్ట్రేలియా టెస్ట్ మ్యాచ్ వేదిక మార్పు



న్యూఢిల్లీ: బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి సంబంధించి బిగ్ న్యూస్ లీకైంది. సిరీస్‌లో భాగంగా భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య మార్చి 1 నుంచి ధర్మశాల వేదికగా మూడో టెస్ట్ మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే ఈ మ్యాచ్ వేదిక మారే అవకాశాలున్నాయని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. బీసీసీఐలోని ఓ కీలక వ్యక్తి అందించిన సమాచారం మేరకు.. మార్చి 1 నుంచి 5 వరకు జరగాల్సిన మూడో టెస్ట్ మ్యాచ్ ధర్మశాలలో జరిగేది అనుమానమని తెలుస్తోంది.ధర్మశాల స్టేడియంలో రెనొవేషన్ (పునరుద్ధరణ) పనులు జరుగుతున్నాయని, మార్చి 1 నాటికి అవి పూర్తవుతాయా.. లేదా..? అన్నది ప్రశ్నార్థకంగా మారిందని సదరు అధికారి తెలిపాడు. ఈనెల (ఫిబ్రవరి) 3న బీసీసీఐ బృందం నిర్వహించిన తనిఖీల్లో ఔట్ ఫీల్డ్‌తో పాటు పిచ్ సైడ్ ఏరియా పూర్తిగా సిద్ధంగా లేదని తేలిందని వివరించాడు. అయితే టెస్ట్ ప్రారంభానికి మరో మూడు వారాల సమయం ఉందని, ఆలోపు పెండింగ్ పనులను పూర్తి చేస్తామని హిమాచల్‌ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్పీసీఏ) హామీ ఇచ్చినట్లు పేర్కొన్నాడు. మూడో టెస్టుకు బ్యాకప్‌గా మరో ఐదు స్టేడియాలు ఎంపిక చేసినట్లు వివరించాడు. మూడో టెస్ట్ మొహాలీలో జరిగేందుకు ఎక్కువ ఛాన్సులు ఉన్నట్లు సదరు అధికారి తెలిపాడు.కాగా, స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కొద్దిరోజుల క్రితమే ధర్మశాలలో పాత పిచ్‌ను తొలగించి కొత్తది తయారు చేశారు. వర్షం కురిస్తే మ్యాచ్‌కు అంతరాయం కలగకుండా ఉండేందుకు గాను కొత్త డ్రైనేజీ వ్యవస్థను అమర్చారు. దీంతో పాటు గ్రౌండ్లో స్ప్రింక్లర్లను కూడా ఫిట్ చేశారు. ఈ పనులు చివరి దశలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ధర్మశాలలో మూడో టెస్ట్ జరిగేది అనుమానంగా మారింది.

## రామ్ రోల్‌పై కేమరూన్ మరోసారి ఇంట్రెస్టింగ్ కామెంట్స్!



ప్రస్తుతం వరల్డ్ సినిమా అంతా ఎంతో ఆసక్తిగా మాట్లాడుకుంటున్న మన టాలీవుడ్ అండ్ ఇండియన్ ప్రైడ్ చిత్రం రౌద్రం రణం రుధిరం. దర్శక శిఖరం ఎస్ ఎస్ రాజమౌళి మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ మరియు యంగ్ టైగర్ ఎన్టీఆర్ లతో చేసిన ఈ సెన్సేషనల్ మల్టీ స్టారర్ అంచనాలకి అందని గ్లోబల్ హిట్‌గా నిలిచింది. అయితే ఈ సినిమాపై ఏకంగా హాలీవుడ్ టాప్ దర్శకులే అనేక ప్రశంసలు అందించడం కేజ్రీగా మారింది. మరి వారిలో వరల్ నెంబర్ 1 సినిమాల దర్శకుడు జేమ్స్ కేమరూన్ కూడా ఒకరు కాగా ఆ మధ్య ఓ ఇంటెర్నేషల్ అవార్డు మీట్ లో జక్కన్నతో కెమరూన్ మాట్లాడి పలు కామెంట్స్ చేయడం ఓ రేంజ్ లో వైరల్ గా మారింది. ఇక లేటెస్ట్ గా అయితే హాలీవుడ్ మీడియాలో మరోసారి సినిమాలో రామ్ చరణ్ పోషించిన రామరాజు పాత్ర కోసం గాను అలాగే దర్శకుడు రాజమౌళి కోసం మాట్లాడ్డం వైరల్ గా మారింది. సినిమాలో రామ్ పాత్ర చాలా ఛాలెంజింగ్ రోల్ అని దాని కోసం తర్వాత రియలైజ్ అయ్యినపుడు హార్ట్ బ్రేకింగ్ గా ఉంటుంది అని కొనియాడారు అలాగే రాజమౌళి తో మొన్న ఎక్కువసేపు ఈ రోల్ కోసం మాట్లాడ్డం కుదరలేదు అని వారు చెప్పడం ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తిగా మారి వైరల్ అవుతుంది.

## వీరసింహారెడ్డి స్ట్రీమింగ్ డేట్ ఖరారు!




నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ లేటెస్ట్ గా నటించిన మాస్ బ్లాక్ బస్టర్ హిట్ చిత్రం వీరసింహా రెడ్డి కోసం తెలిసిందే. దర్శకుడు గోపీచంద్ మలినేనితో బాలయ్య చేసిన ఈ ఫ్యాక్షన్ బ్యాక్ డ్రాప్ సినిమా బాలయ్య కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ గా నిలిచింది. ఇక ఈ సినిమా ఇప్పుడు థియేట్రికల్ రన్ ని కంప్లీట్ చేసుకు ంటూ ఉండగా లేటెస్ట్ గానే డిస్నీ+ హాట్ స్టార్ వారు సినిమా స్ట్రీమింగ్ కి ఇంట్రెస్టింగ్ అప్డేట్ అందించారు. మరి ఇప్పుడు లేటెస్ట్‌గా ఆ అధికారిక డేట్ ని అయితే అనౌన్స్ చేసేసారు. ఈ చిత్రం వారి స్ట్రీమింగ్ ప్లాట్ ఫామ్ లో ఈ ఫిబ్రవరి 23 నుంచి ప్రసారం కానున్నట్టుగా తెలిపారు. మరి ఈ సినిమాలో బాలయ్య సరసన శృతి హాసన్ నటించగా మురళి శర్మ, వెర్సటైల్ నటి వరలక్ష్మి శరత్ కుమార్ కన్నడ స్టార్ నటుడు దునియా విజయ్ విలన్ రోల్ లో నటించాడు. అలాగే మైత్రి మూవీ మేకర్స్ ఈ ఏడాది లో మొదటగా రిలీజ్ చేసిన ఈ సినిమాతో ఓ శుభారంభాన్ని అందుకున్నారు.

మనం సినిమా

## రావణాసుర నుంచి కొత్త రివీల్




మన టాలీవుడ్ మోస్ట్ ఎనర్జిటిక్ సీనియర్ స్టార్ హీరో మాస్ మహారాజ హీరోగా లేటెస్ట్ గా నటించిన రెండు సినిమాలు కూడా కెరీర్ లో బ్యాక్ టు బ్యాక్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్స్ అయ్యాయి. దీనితో ఫుల్ ఫామ్‌లో ఉన్న మాస్ మహారాజ ఇదే ఫ్లోని తన నెక్స్ ఇంటెన్స్ థ్రిల్లర్ చిత్రం రావణాసురతో అయితే కంటిన్యూ చెయ్యాలని చూస్తున్నారు. మరి ఈ సినిమాని దర్శకుడు సుధీర్ వర్మ తెరకెక్కించగా. షూటింగ్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతూ మరో పక్క ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ తో వస్తుంది. ఇక మేకర్స్ అయితే మరో న్యూస్ అందించారు. రేపు ఉదయం 10 గంటల 8 నిమిషాలకి అయితే మరో సరికొత్త అప్డేట్‌ని తాము రివీల్ చేస్తున్నట్టుగా చిత్ర నిర్మాణ సంస్థ అభిషేక్ పిక్చర్స్ వారు అనౌన్స్ చేశారు. మరి ఈ అప్డేట్ ఏంటో చూడాలి. ఇక ఈ సినిమాలో ఆరుగురు హీరోయిన్స్ కనిపించనుండగా వరల్ వైడ్ ఏప్రిల్ 7న గ్రాండ్‌గా ఈ సినిమా రిలీజ్ కాబోతుంది.

## విదేశీ వైద్యులతో తారకరత్నకు ట్రీట్‌మెంట్



గత కొన్ని రోజులు కితం నందమూరి వారి హీరో నందమూరి తారక రత్న అప్ రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ చేపట్టినటువంటి పాద యాత్రలో పాల్గొన్న సమయంలో అభిమానుల భారీ ఎత్తున తాకిడి మూలాన అనుకోని రీతిలో తాను తీవ్ర గుండెపోటుకు లోనయిన సంగతి తెలిసిందే. దీనితో వెంటనే ఆసుపత్రికి తరలించడం అక్కడ నుంచి బెంగళూరుకి షిఫ్ట్ చేయడం జరిగింది. దీనితో తారక రత్న హెల్త్ పై వైద్యులు తీవ్రంగా శ్రమిస్తూ తనకి ఇప్పటివరకు చికిత్స అందిస్తూ వస్తున్నారు. ఇక ఇప్పుడు తారక రత్న ఆరోగ్యానికి సంబంధించి లేటెస్ట్ అప్డేట్ అయితే తెలుస్తుంది. దీని ప్రకారం తారకరత్న కోసం ప్రస్తుతం విదేశీ వైద్యులని రప్పించి నారాయణ హృదయాలయ హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ చేయిస్తున్నారట. ప్రస్తుతం వారు తారక రత్నకి గుండె సహా నాడీ సంబంధిత చికిత్సలు అందిస్తున్నట్టుగా తారక రత్న కుటుంబీకులు రామకృష్ణ వెల్లడి చేశారు.

## ఎన్టీఆర్30 ఆరోజుకి సిద్ధం?




ప్రస్తుతం పాన్ ఇండియా లెవెల్లో భారీ అంచనాలు ఉన్న చిత్రాల్లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటించనున్న సాలిడ్ మాస్ చిత్రం కూడా ఒకటి. ఎన్టీఆర్ కెరీర్‌లో 30వ సినిమాగా దర్శకుడు కొరటాల శివతో ఈ సినిమా వాటర్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కించనున్నారు. మరి జస్ట్ అనౌన్స్‌మెంట్‌లోనే సెన్సేషనల్ హైప్‌ని సెట్ చేసుకున్న ఈ చిత్రం ఎప్పుడెప్పుడు షూటింగ్‌ని స్టార్ట్ చేసుకుంటుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఇది అలా అందని ద్రాక్ష లానే వస్తుండగా ఇప్పుడు ఫైనల్ గా ఈ షూట్ కి డేట్ ఫైనల్ అయ్యినట్టుగా తెలుస్తుంది. గత కొన్ని రోజులు కితమే మేకర్స్ అనౌన్స్ చేసినట్టుగా ఫిబ్రవరిలోనే సినిమా స్టార్ట్ అవుతుందట. మరి ఇది ఈ ఫిబ్రవరి 23 నుంచి స్టార్ట్ కానున్నట్టుగా తెలుస్తుంది. మరి దీనిపై ఇంకా అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ సినిమాకి అనిరుద్ సంగీతం అందిస్తుండగా ఎన్టీఆర్ ఆరట్స్ మరియు యువసుధ ఆరట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## కాంతారా 2లో ఆమెపై క్లారిటీ!



కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి హీరోగా సప్తమి గౌడ హీరోయిన్‌గా నటించిన లేటెస్ట్ చిత్రం కాంతారా కోసం తెలిసిందే. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలోనే తెరకెక్కించిన ఈ సినిమా భారీ సక్సెస్ అందుకోవడంతో నెక్స్ పార్ట్ 2 పై అనేక అంచనాలు నెలకొన్నాయి, మరి ఈ సినిమాని రిషబ్ అయితే ప్రీక్వెల్ స్టోరీగా ప్లాన్ చేస్తుండగా దీనిని అతి త్వరలోనే స్టార్ట్ చేయనున్నారు. ఇక ఇదిలా ఉండగా ఈ సినిమాలో ప్రముఖ నటి లేటెస్ట్‌గా వాల్తేరు వీరయ్య ఫేమ్ బాస్ బ్యూటీ ఊర్వశి రౌటేలా పెట్టిన పోస్ట్ ఆసక్తిగా మారింది.

రిషబ్ ని కలిసాక కాంతారా 2 పై పోస్ట్ పెట్టడం ఆసక్తిగా మారింది. దీనితో ఈమె కూడా ఉందా అనే అంశం వైరల్ గా మారింది. దీనిపై ఇప్పుడు క్లారిటీ తెలుస్తుంది. ఊర్వశి అయితే ఈ సినిమాలో లేదట ఆమె రిషబ్ ని నార్మల్‌గా కలిసి పోస్ట్ చేసిన పోస్ట్ మాత్రమే తప్ప ఆమె అయితే సిని మాలో లేదని సినీ వర్గాలు చెప్తున్నా యి. సో ఈమె లేనట్టే అనుకోవాలి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidu pet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.